అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:04 సంచిక :346 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శనివారం- 30 -ఆగస్టు - 2025

## నేటి నుంచి విశాఖలో ప్రొ కబడ్డీ పోటీలు - క్రీడాభిమానులకు పండగే

**ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కెప్టెన్లు**

**టోర్నీలో ప్రత్యేక ఆకర్షణగా రక్షణ దళాలు**



2025: కబడ్డీ అభిమానులు ఎంతోగానో ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ సందడి విశాఖలో నేటి నుంచి మొదలుకానుంది. ఇప్పటికే 11 సీజన్లు విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈరోజు రాత్రి 8 గంటలకు పోర్టు స్టేడియంలోని విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ వద్ద ప్రారంభమయ్యే సీజన్-12 పోటీలకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. విద్యుత్తు దీపాల వెలుగుల్లో, రంగు రంగుల మ్యాట్‌లపై కూతకు వెళ్లి, ఒకవైపు పాయింట్లు కొల్లగొట్టేందుకు క్రీడాకారులు సిద్ధమవుతుండగా, మరోవైపు పోటీలను ఆసక్తిగా తిలకించేందుకు క్రీడాభిమానులు ఉత్సాహం చూపుతున్నారు. కబడ్డీ ఆటకు ఇప్పటికే రంగం సిద్ధమైంది. ఈ టోర్నమెంట్? తొలి మ్యాచ్?లో తమిళ్ తలైవాస్?తో తెలుగు టైటాన్స్ పోటీ పడనుంది. రెండో మ్యాచ్?లో మిగతా..2లో

## ఇరాన్ ప్రయాణంపై కేంద్రం కీలక నిర్ణయం

**ఇరాన్ వెళ్లే భారత పౌరులకు కొత్త నిబంధనలు**

**ఎమిగ్రేషన్ క్లియరెన్స్ తప్పనిసరి చేసిన కేంద్ర ప్రభుత్వం**

**ఇప్పటివరకు అమల్లో ఉన్న మినహాయింపునకు స్వస్తి**

**భారత పౌరుల భద్రత, ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యం**

**ఆగస్టు 26న ఉత్తర్వులు జారీ చేసిన విదేశాంగ శాఖ**

**2006 నాటి నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం**




ఢిల్లి : ఇరాన్‌కు ప్రయాణించే భారత పౌరులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశానికి వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మిగతా..2లో

## ఏడాదికి రూ.15 లక్షలు కరెంట్ బిల్లు

## రుషికొండలో నిర్మాణాలు పరిశీలించిన పవన్‌కల్యాణ్


వివరాలు 2లో..

- ★ విశాఖలోని రిషికొండ ప్యాలెస్‌ను సందర్శించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ★ భవన సముదాయంలో తిరిగి నిర్మాణాలు, సదుపాయాల పరిశీలన

అమరావతి : గత ప్రభుత్వంలో విశాఖలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సందర్శించారు. వైఎస్సార్సీపీ హయాంలో రుషికొండపై నిర్మించిన భవన సముదాయంలోకి వెళ్లి గదులను పరిశీలించారు. ఆయన వెంట మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు ఉన్నారు. రుషికొండ ప్యాలెస్ వైభోగాలను వారు పవన్‌కు వివరించారు. భవనాల నిర్మాణానికి, సదుపాయాలకు వెచ్చించిన మొత్తాన్ని తెలుసుకొని పవన్?కల్యాణ్? ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రస్తుత భవనాలు నిర్మించక ముందు ప్రభుత్వానికి ఎంత ఆదాయం వచ్చేది? వీటి నిర్మాణం తర్వాత ప్రభుత్వంపై ఎంత మేర భారం పడుతుంది? అనే వివరాలపై పవన్ కల్యాణ్ ఆరా తీశారు.

**రుషికొండలో నిర్మాణాలు పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్?కల్యాణ్?**

## మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో

## ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీలో పెట్టుబడి అవకాశాలు!

- విశాఖలో ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం
- అమరావతిలో చాప్టర్ ఏర్పాటుపై ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటన




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లలో ఈ రంగాల్లో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను సాధిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా, సుస్థిరంగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఆహార శుద్ధి రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని, భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఆహార శుద్ధిలో ఆంధ్రప్రదేశ్ మిగతా..2లో

## మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు

## రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాల్సిందే

- ప్రధాని మోదీ, ఆయన తల్లిపై ఓ కాంగ్రెస్ నేత అనుచిత వ్యాఖ్యలు
- స్పందించిన హోం మంత్రి అమిత్ షా- రాహుల్? గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్?



ఢిల్లి : బిహార్ 'ఓటర్ అధికార్ యాత్ర'లో కాంగ్రెస్ కార్యర్తలు ప్రధాని నరేంద్ర మోదీని, ఆయన తల్లిని దూషించినందుకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా డిమాండ్ చేశారు. అసోం గువాహటిలో నిర్మించిన రాజ్‌భవన్ బ్రహ్మపుత్ర వింగ్‌ను ప్రారంభించిన షా, బిహార్‌లో రాహుల్ గాంధీ సభలో కాంగ్రెస్ కార్యకర్తలు అరుస్తూ మోదీని దూషించడంపై స్పందించారు. రాహుల్ రాజకీయాలు మరింత దిగజారిపోయాయని, దాన్ని దేశం మొత్తం గమనిస్తోందని షా అన్నారు. రాహుల్ చేసింది 'ఓటర్ అధికార యాత్ర' కాదని, ఓటు బ్యాంకు కాపాడుకునేందుకు చేస్తున్న 'చొరబాటుదారుల రక్షణ యాత్ర' అని ఆయన దుయ్యబట్టారు. ఏ ప్రజాస్వామ్యానికి అయినా ఎన్నికలే ఆత్మ అని, ఆ వ్యవస్థను కలుషితం చేయడానికి చొరబాటుదారులను అనుమతిస్తే దేశం ఎలా సురక్షితంగా ఉంటుందని ఆయన ప్రశ్నించారు. "ప్రపంచం మొత్తం ప్రధాని మోదీని గౌరవిస్తోంది. కానీ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భారత రాజకీయాల్లో దూషణలు, ధిక్కారాలతో ప్రతికూల రాజకీయాలను ప్రారంభించారు. బిహార్‌లో చొరబాటుదారులను రక్షించే ఒక యాత్రను ఆయన చేపట్టారు. మిగతా..2లో

## నేతాజీ అస్థికలను భారత్‌కు తీసుకురావాలని

## ప్రధానికి అనితా బోస్ విజ్ఞప్తి

- మోదీ జపాన్ పర్యటన నేపథ్యంలో అనితా బోస్ అభ్యర్థన
- జపాన్‌లోని రెంకోజీ ఆలయంలో నేతాజీ అస్థికలు ఉన్నాయని విశ్వాసం



ఢిల్లి : స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అస్థికలను భారతదేశానికి తీసుకురావాలని ఆయన కుమార్తె అనితా బోస్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆమె ఈ అభ్యర్థన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన వయసు మీద పడుతున్నందున, ఈ సమస్యకు త్వరగా ఒక ముగింపు పలకాలని ఆమె విన్నవించారు. ప్రస్తుతం జర్మనీలో నివసిస్తున్న 82 ఏళ్ల అనితా బోస్ ఈరోజు ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తే, తన తండ్రి అస్థికలను స్వదేశానికి తీసుకురావాలని కచ్చితంగా కోరతానని ఆమె స్పష్టం చేశారు. "గతంలో పీవీ నరసింహారావు ప్రభుత్వం నా తండ్రి అస్థికలను తీసుకురావడానికి ప్రయత్నించింది. మిగతా..2లో

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న వర్షం..

**హిమాయత్ నగర్, నారాయణగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ట్యాంక్ బండ్, అంబర్ పేట్, కాచిగూడ, ఓయూ క్యాంపస్, విద్యానగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది.**


2

హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో గంట సేపటి నుంచి ఏకధాటిగా భారీ వర్షం కురుస్తోంది. హిమాయత్ నగర్, నారాయణగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ట్యాంక్ బండ్, అంబర్ పేట్, కాచిగూడ, ఓయూ క్యాంపస్, విద్యానగర్,

## మిలాద్-ఉన్-నబీ వేడుకలపై

## సీఎంకు వినతిపత్రం అందజేత

- ప్రాచీన మసీదులు, దర్గాల అలంకరణకు ఉచిత విద్యుత్ కోరిన నేతలు
- సెప్టెంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా జులూస్‌కు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో, త్వరలో జరగనున్న మిలాద్-ఉన్-నబీ పర్వదినం ఏర్పాట్లకు సంబంధించి పలు కీలక విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాన్ని వారు సీఎంకు అందజేశారు. మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో కలిసి సీఎంను కలిసిన ఒవైసీ సోదరులు, పండుగ సందర్భంగా ప్రభుత్వం తరపున సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లోని ప్రాచీన మసీదులు, దర్గాలను విద్యుద్దీపాలతో

## చేయూత పింఛన్ల పంపిణీలో

## సాంకేతిక విప్లవం..



**రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పథకంను అమలు**

**ఈ కొత్త విధానం ద్వారా "సరైన వ్యక్తికి సరైన పింఛన్ సరైన సమయంలో" అందేలా పింఛన్ పంపిణీ**

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పథకంను అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు,

## మొదటి పేజి తరువాయి

# నేటి నుంచి విశాఖలో ప్రొ కబడ్డీ పోటీలు

# – క్రీడాభిమానులకు పండగే

**బెంగుళూరు బుల్స్?తో పుణెరి పల్టాన్ తలపడనుంది. అయితే, 7 సంవత్సరాల విరామం తర్వాత వైజాగ్?లో ఈ టోర్నీ జరగనుంది.**

**ఆతిథ్య జట్టు సిద్ధం:**

ఆతిథ్య జట్టు తెలుగు టైటాన్స్ తొలి మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌తో తలపడనుంది. 30న యూపీ యోధాస్, సెప్టెంబరు 4న జైపుర్ పింక్ పాంథర్స్, 7న బెంగాల్ వారియర్జ్, 10న యు ముంబ జట్లతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైంది. తొలిదశ పోటీలు సెప్టెంబరు 11 వరకు విశాఖలో జరుగుతాయి. ఆ తర్వాత జైపుర్?లో (సెప్టెంబరు 12 నుంచి 28), చెన్నై (29 నుంచి అక్టోబరు 10 వరకు), అలాగే దిల్లీలో (అక్టోబరు 11 నుంచి 23 వరకు ) వరకు మ్యాచ్?లు జరుగుతాయి. ప్రత్యేక ఆకర్షణగా: రక్షణ దళాలకు చెందిన పలువురు క్రీడాకారులు ఈ టోర్నమెంట్?లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేవాంక్(ఆర్మీ) బెంగాల్ వారియర్స్? జట్టుకు, నవీన్ (ఎయిర్‌ఫోర్స్) హరియాణా స్టీలర్స్ జట్టుకు, భరత్(నేవీ) తెలుగు టైటాన్స్ జట్లకు ఆడుతున్నారు. అన్ని విభాగాల్లో బలంగా : తెలుగు టైటాన్స్ జట్టు అన్ని విభాగాల్లో బలంగా ఉందని తెలుగు టైటాన్స్ కెప్టెన్ విజయ్?మాలిక్ పేర్కొన్నాడు. డిఫెండర్లు అజిత్ పాండురంగ పవార్, అంకిత్, అవి దుహాన్, బంటు, శుభమ్ షిండే, అమన్ రాహుల్ దగార్ ప్రత్యర్థులను కట్టడి చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. జట్టులో శంకర్ భీమరాజ్, భరత్, గణేష్ అద్భుత ప్రదర్శనతో ఆల్‌రౌండర్లు తమ సత్తా చాటనున్నారు. రైడర్లు చేతన్ సాహు, నితిన్, రోహిత్, ప్రఫుల్, జైభగవాన్, ఆశీష్ పాయింట్లు తెచ్చి జట్టుకు బలంగా తోడ్పాటు అందించనున్నారు. ప్రతి మ్యాచ్‌లో విజయమే లక్ష్యంగా పోటీ పడి, ట్రోఫీ సాధించేందుకు ఐక్యంగా కృషి చేస్తామని చెప్పారు. అత్యుత్తమ ప్రదర్శన ఇస్తాం: టోర్నీలో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు మా జట్టు సిద్ధంగా ఉందని తమిళ్ తలైవాస్ కెప్టెన్ పవన్ షెహ్రావత్ అన్నారు. ఆతిథ్య జట్టు తెలుగు టైటాన్స్‌తో తొలిపోరుకు ఎంతో ఆసక్తిగా ఉన్నామని తెలిపారు. మా జట్టు అన్ని విభాగాల్లో బలంగా ఉందని వెల్లడించారు. విజేతగా నిలవడమే లక్ష్యంగా అన్ని మ్యాచ్‌ల్లోనూ గట్టి పోటీ ఇస్తామని చెప్పారు.

# నేతాజీ అస్థికలను భారత్‌కు తీసుకురావాలని

# ప్రధానికి అనితా బోస్ విజ్ఞప్తి

ఆ ప్రయత్నాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వం కొనసాగించాలి. నా వయసు రీత్యా ఈ విషయం నాకు మరింత అత్యవసరంగా మారింది" అని ఆమె భావోద్వేగంగా అన్నారు. "ఈ సమస్యకు ఒక ముగింపు కావాలని నేను కోరుకుంటున్నాను. ఈ బాధ్యతను నా కొడుక్కి వారసత్వంగా ఇవ్వాలని నేను అనుకోవడం లేదు" అని అనితా బోస్ చెప్పారు. ఇది కేవలం తన వ్యక్తిగత విషయం కాదని, తన తండ్రి యావత్ దేశానికి చెందిన వ్యక్తి అని ఆమె గుర్తుచేశారు. 1945 ఆగస్టు 18న తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో నేతాజీ మరణించినట్లు పలు జాతీయ, అంతర్జాతీయ విచారణలు నిర్ధారించాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన, అక్కడి సైనిక ఆసుపత్రిలో కన్నుమూశారని నివేదికలు తెలిపాయి. ఆయన అస్థికలను జపాన్‌లోని టోక్యోలో ఉన్న రెంకోజీ బౌద్ధ ఆలయంలోని ఒక కలశంలో భద్రపరిచినట్లు బలంగా విశ్వసిస్తున్నారు.

# హైదరాబాద్‌లో దంచికొడుతున్న వర్షం..

బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. లకిడీకాపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట, అమీర్‌పేట్ సెక్రటేరియట్, ట్యాంక్ బండ్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, ఐమాక్స్, ఎన్టీఆర్ గార్డెన్స్ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కిలోమీటర్ ప్రయాణం కోసం గంటల సమయం పడుతోంది. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో నగర వాసులకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. అవసరం ఉంటేనే తప్ప బయటకు రావద్దని స్పష్టం చేసింది.

**సెప్టెంబర్ 2 వరకు తెలంగాణలో వర్షాలు**

రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 2వ తేదీ వరకు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రేపు(శనివారం) ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపింది.

# మిలాద్-ఉన్-నబీ వేడుకలపై

# సీఎంకు వినతిపత్రం అందజేత

తమ వినతిపత్రంలో వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ జులూస్ (శోభాయాత్ర) శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. కమిటీ సభ్యులు చేసిన విజ్ఞప్తుల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు సమాచారం.

# ఇరాన్ ప్రయాణంపై కేంద్రం కీలక నిర్ణయం

'ఎమిగ్రేషన్ క్లియరెన్స్' (వలస అనుమతి) తీసుకోవాలని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఇరాన్ ప్రయాణానికి ఈ క్లియరెన్స్ నుంచి మినహాయింపు ఉండేది. అయితే, ఆ మినహాయింపును రద్దు చేస్తూ భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. భారత పౌరుల భద్రత, వారి ప్రయోజనాలను కాపాడే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. ఎమిగ్రేషన్ చట్టం, 1983లోని సెక్షన్ 41(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలను ఉపయోగించి ఈ కొత్త నిబంధనను అమల్లోకి తెచ్చినట్లు వివరించింది. ఈ తాజా ఉత్తర్వులతో, 2006 డిసెంబర్ 28న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఇరాన్ ప్రయాణానికి కల్పించిన మినహాయింపు పూర్తిగా రద్దయింది. ఫలితంగా, ఉద్యోగం, పర్యటన, లేదా మరే ఇతర కారణంతో ఇరాన్‌కు వెళ్లాలనుకునే భారత పౌరులు ఇకపై తప్పనిసరిగా ఎమిగ్రేషన్ క్లియరెన్స్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ మార్పు తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

# చేయూత పింఛన్ల పంపిణీలో సాంకేతిక విప్లవం..



గీత కార్మికులు, బీడీ కార్మికులకు ఆర్థిక భరోసా లభిస్తోంది. ప్రస్తుతం మొత్తం పదకొండు రకాల పింఛన్లు చేయూత పథకం కింద ప్రభుత్వం అందజేస్తోంది. ఇప్పటి వరకు పింఛన్ దారుల ధృవీకరణ కోసం 2 జీ ఆధారిత ఫింగర్ ప్రింట్ పరికరాలను వినియోగించేవారు. ఇప్పుడు వాటి స్థానంలో ఆధునిక సాంకేతికతతో కూడిన ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపు సాఫ్ట్‌వేర్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ కొత్త విధానం ద్వారా "సరైన వ్యక్తికి సరైన పింఛన్ సరైన సమయంలో" అందేలా పింఛన్ పంపిణీ మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా మారనుంది.ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ.15.50 కోట్ల బడ్జెట్‌తో 5 ఆధారిత 1 ఫింగర్ ప్రింట్ పరికరాలు, కొత్త మొబైల్ ఫోన్లను కొనుగోలు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 6,300 బ్రాంచ్ పోస్టుమాస్టర్లకు స్మార్ట్ మొబైల్ ఫోన్లు, పరికరాలు పంపిణీ చేయనున్నారు. స్మార్ట్ మొబైల్ ఫోన్లు పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ములుగు జిల్లాలోని పస్రా కేంద్రంలో ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ తో కలిసి ప్రారంభించారు. కొద్ది రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా 6300 మంది పోస్టుమాస్టర్లకు పరికరాలను అందజేయనున్నారు. ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేసింది.కొత్త సాంకేతిక పరిష్కారం వల్ల పింఛన్ దారుల ధృవీకరణ సమయం మూడు సెకన్లకు తగ్గి, పింఛన్లు వేగంగా పంపిణీ అవుతాయి. దీంతో లబ్ధిదారులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా వెంటనే తమ పింఛన్లు అందుకుంటారు. ముఖ్యంగా వ్యవసాయ కూలీలు, వృద్ధులు, వేలిముద్రలు చెరిగిన వారు వంటి వారికి ముఖ గుర్తింపు యాప్ ఎంతో మేలు చేస్తోంది. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే దిశగా ఈ పథకం డిజిటల్ రూపాంతరం పొందడం ద్వారా పింఛన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, వేగం పెరిగి పింఛన్ దారులకు సత్వర సేవలు అందుతాయని మంత్రి సీతక్క ప్రకటించారు. పింఛన్దారుల సమస్యల దృష్టిలో పెట్టుకొని ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టినట్లు మంత్రి సీతక్క తెలిపారు.

# మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీలో పెట్టుబడి అవకాశాలు!

## మొదటి పేజి తరువాయి

9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు. అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని, దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని తెలిపారు. అదేవిధంగా 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్‌గా ఉందని స్పష్టం చేశారు.

### ఫుడ్ ప్రాసెసింగ్ లో అవకాశాలు- ప్రోత్సాహకాలు

ఆంధ్రప్రదేశ్‌లో ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. విస్తృతమైన మౌలిక సదుపాయాలు కూడా ఆంధ్రప్రదేశ్ సొంతమని పెట్టుబడిదారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు. ఆహారం, పానీయాల యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, సుగంధ ద్రవ్యాలు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం వెల్లడించారు. గత ఏడాది రాష్ట్రానికి ఆహార శుద్ధి రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు.




### ఆహారపు అలవాట్లు- మారుతున్న జీవన శైలితో పెట్టుబడులకు అవకాశాలు

ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఆహార శుద్ధి రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయమని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని అన్నారు. వన్ ఫ్యామిలి -వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని కూడా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఆహారం, పానీయాల రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తామని అన్నారు. అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. ట్రేసబిలిటి, సర్టిఫికేషన్, ప్యాకేజింగ్ లాంటి సవాళ్లపై దృష్టి పెడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మరోవైపు భారత్‌లో తయారయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ బ్రాండ్స్‌గా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అందమైన విశాఖ ఇప్పుడు దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా ఖ్యాతి గడించిందన్నారు. త్వరలోనే సీ కేబుల్, డేటా సెంటర్లు కూడా విశాఖలో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. ఏపీలో ఆహార శుద్ధి సహా వ్యవసాయాధారిత పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ప్రోత్సహించేందుకు అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి అన్నారు.

### ఏపీలో ఫుడ్ మాన్యుఫాక్చరింగ్‌పై చర్చలు

ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ మూడో ఎడిషన్‌లో ఏపీలో విలువ జోడించిన ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ చేసిన ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఆక్వా రంగంలో బ్రీడింగ్, నాణ్యమైన ఫీడ్, వ్యాధుల నియంత్రణ, ఎక్స్‌పోర్ట్ లింకేజిపై పారిశ్రామికవేత్తలు, నిపుణులు, పరిశోధకులు చర్చించారు. పంట ఉత్పత్తి అనంతర నష్టాల నివారణ, స్మార్ట్ కోల్డ్ చెయిన్, లాజిస్టిక్స్ సదుపాయాలపై దృష్టి పెట్టే అంశంపైనా చర్చలు జరిగాయి. డైరీ, పౌల్ట్రీ, మాంసం ప్రాసెసింగ్ యూనిట్ల ఆటోమేషన్, ఎగుమతి ప్రమాణాలపై సదస్సులో చర్చించారు. ఈ సమావేశానికి ఏపీ మంత్రులు టీజీ భరత్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీపీసీఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామిక ప్రతినిధులు, ఆహార శుద్ధి పరిశ్రమలు, ఎగుమతిదారులు, నిపుణులు హాజరయ్యారు.

# ఏడాదికి రూ.15 లక్షలు కరెంట్ బిల్లు - రుషికొండలో నిర్మాణాలు పరిశీలించిన పవన్‌కల్యాణ్

## మొదటి పేజి తరువాయి



ప్యాలెస్ నిర్మాణం ముందు ప్రభుత్వానికి నెలకు సుమారు రూ.50 నుంచి రూ.60 లక్షల మేర ఆదాయం వచ్చేదని అధికారులు, మంత్రులు పవన్‌కు వివరించారు. ఇప్పుడు ఎలాంటి ఆదాయం రాకపోగా, భవనాల నిర్వహణకే అదనంగా వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. అలానే ప్రస్తుతం కేవలం కరెంట్ బిల్లు సంవత్సరానికి రూ.15 లక్షలు అవుతుందని, ఇంకా ఇప్పటికే జరగాల్సిన డ్యామేజ్ జరిగిందని అధికారులు వివరించారు. ఈ భవనాన్ని టూరిజానికి ఎలా ఉపయోగించాలన్నది, చేయాలన్నది ఆలోచిస్తున్నామని, మేజర్?గా ఈ నిర్మాణాన్ని ఎలా వాడాలో ఆలోచిస్తున్నామని అధికారులు పవన్ కల్యాణ్?కు తెలిపారు. జగన్ నివాసం ఉండేందుకే : అనంతరం మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ మొత్తం 7 బ్లాక్‌లకు 4 మాత్రమే పూర్తి చేశారని, వాటికోసం రూ.454 కోట్లు ఖర్చుపెట్టారని అన్నారు. గతంలో మమ్మల్ని రానివ్వకుండా ఎన్నో అడ్డంకులు సృష్టించారని మండిపడ్డారు. హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు ఏడాదికి రూ.7 కోట్ల ఆదాయం వచ్చేది ఇప్పుడు కేవలం కరెంటు బిల్లుకే రూ.15లక్షలు అవుతోందని అన్నారు. లోపల పెచ్చులు ఊడిపోతున్నాయని, ఇంకా కొన్నిచోట్ల లీకేజ్ అవుతోందని అన్నారు. ఇక్కడ జగన్ నివాసం ఉండేందుకు ఈ భవనాలను కట్టారని వ్యాఖ్యానించారు. రుషికొండ భవనాలపై అసెంబ్లీ వేదికగా చర్చ జరగాలని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ ప్యాలెస్? కట్టడానికి చాలా ఎక్కువ ఖర్చు అయింది. అలానే ఆ ఖర్చుని ఎలా రాబట్టాలో ఆలోచిస్తున్నాం. దీనిపై అందరూ కూర్చొని మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం. అంటే దీనిని డెస్టినేషన్? వెడ్డింగ్?కి ఇవ్వాలా లేక వేరే ఏమైనా చేయాలా అని ఆలోచిస్తున్నాం. ఇందుకోసం దీనికి టెండర్లను పిలిచే ఆలోచనలో ఉన్నాం. అలానే ఈ భవనంపై సీఎం చంద్రబాబుకి మా నిర్ణయాలను తెలియజేస్తాం. పలుసార్లు సీఎం చంద్రబాబు కూడా చెప్పారు. ఏమైనా కొత్త ప్రపోజల్స్?తో రమ్మని, అందువల్ల దీనిపై మేము సీఎంతో చర్చిస్తాం. ఇంకా ఇక్కడ చాలా డ్యామేజ్ జరిగింది. దీన్ని ఎలా సరిచేయాలనేదీ చూస్తున్నాం

# మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు- రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాల్సిందే

## మొదటి పేజి తరువాయి

అందులో కాంగ్రెస్ నేతలు మోదీ తల్లిని అత్యంత జుగుప్సాకరమైన భాషలో దూషించారు. అలాంటి మాటలు మాట్లాడితే అధికారం వస్తుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారా? ఇలాంటి ప్రయత్నాలను నేను ఖండిస్తున్నాను. రాహుల్ గాంధీ- మీకు కొంచమైనా సిగ్గుమిగిలి ఉంటే మోదీకి, ఆయన తల్లికి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నాను."

**- అమిత్‌షా, కేంద్ర హోంమంత్రి**

**మరణించిన వ్యక్తిపై దూషణలా!**

మోదీ తల్లి పేద కుటుంబంలో జీవితాన్ని గడిపారని, తన పిల్లలను విలువలతో పెంచారని అమిత్?షా అన్నారు. తన కుమారుడు నమ్మకమైన నాయకుడిగా ఎదగడానికి ఆమె దోహదపడ్డారని తెలిపారు. అలాంటి తల్లిపై దుర్భాషలాడడం భారత ప్రజలు ఎప్పటికీ సహించరని అమిత్?షా అన్నారు. రాజకీయ జీవితంలో ఇంతకన్నా పెద్ద పతనం మరొకటి ఉండదని ఆయన వ్యాఖ్యానించారు.

**భారతీయులను అవమానించడమే!**



మరో పక్క కాంగ్రెస్? ర్యాలీలో ప్రధాని మోదీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను బిహార్? సీఎం నితీశ్ కుమార్?తో సహా పలువురు నాయకులు ఖండించారు. మోదీపై, ఆయన తల్లిపై అసభ్యకరమైన భాషను ఉపయోగించడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని నితీశ్? కుమార్? శుక్రవారం ఎక్స్?లో పోస్ట్? చేశారు. ఉత్తర్?ప్రదేశ్? సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా? మోదీపై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీని, ఆయన తల్లిని దూషించడం అంటే 140 కోట్ల మంది భారతీయులను అవమానించడమేనని ఆయన అన్నారు. మరో వైపు కాంగ్రెస్ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ, అధికార పార్టీ సభ్యులు పట్నా కాంగ్రెస్ పార్టీ? కార్యాలయాన్ని ముట్టడించారు. దీంతో పట్నాలో బీజేపీ, కాంగ్రెస్? కార్యకర్తల మధ్య ఘర్షణ చెలరేగింది. ఇదిలా ఉండగా, దుర్భాషలాడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని శుక్రవారం దర్భాంగా పోలీసులు అరెస్ట్? చేశారు.

**రాహుల్ స్పందన ఇదే!**

బీజేపీ చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్? అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. "సత్యం, అహింస గెలుస్తాయి. అసత్యం, హింస వాటి ముందు నిలబడలేవు. మేం సత్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షిస్తూనే ఉంటాం. సత్యమేవ జయతే" అని 'ఎక్స్?' వేదికగా స్పందించారు.

# సుంకాలపై 'సమష్టి' పోరు




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. మన దేశంపై ఉన్న అదనపు సుంకాల భారాన్ని 50 శాతానికి తీసుకెళ్లారు. ఇప్పటికే ఉన్న 25 శాతం సుంకాలకూ బుధ వారం నుంచి మరో 25 శాతం చేరింది. క్షణానికో రకంగా, రోజుకో విధంగా ప్రవర్తిస్తూ ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకోవటంలో సిద్ధహస్తుడైన ట్రంప్ చివరికి ఏం చేస్తారోనన్న ఉత్కంఠ అందరిలో ఉండేది. మూర?త్వం విచక్షణను ఎరుగదు. తన ఆదేశాలను ధిక్క రిస్తూ రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు చేయటం వల్లే ఈ చర్య తీసుకున్నట్టు అమెరికా చెప్పుకొంటోంది. మనల్ని మించి ముడిచమురు కొంటున్న చైనాకు ఆ తర్కం ఎందుకు వర్తించదో ఇంతవరకూ అది సంజాయిషీ ఇవ్వలేకపోయింది. అసలు రష్యా%-% ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపే శక్తి అమెరికాకు తప్ప మరెవరికీ లేదు. ఎందుకంటే తెరవెనకుండి యూరప్ దేశాల ద్వారా ఉక్రెయిన్‌ను రష్యాపై ఉసిగొల్పిందీ, ఆ యుద్ధానికి అంకు రార్పణ చేసిందీ తానే. రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించటం ద్వారా... లేక ఇక వెనక్కు తగ్గాలని ఉక్రెయిన్‌ను కోరటం ద్వారా శాంతికి దోహదపడాల్సింది కూడా తానే. కానీ ఆ పని చేయకపోగా ఆ యుద్ధం కొనసాగటానికి మనమే బాధ్యులమంటూ దబాయిస్తోంది. దాన్ని 'మోదీ యుద్ధం'గా అభివర్ణిస్తూ వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవరో నోరు పారేసుకున్నారు. మనం చమురు కొనటం వల్లే రష్యా యుద్ధం కొనసాగుతోందని తప్పుడు భాష్యానికి దిగారు. ఏ రకంగా చూసినా ప్రపంచంలో సకల అవలక్షణాలకూ బాధ్యత వహించక తప్పని అమెరికాయే రష్యా%-% ఉక్రెయిన్ యుద్ధానికి కూడా కర్త, కర్మ, క్రియ. ఏకకాలంలో భిన్న సూచనల్ని పంపి అవతలి పక్షాన్ని గందరగోళపరచటం అమెరికాకు అలవాటైన విద్య. ఈ దబాయింపులకు ముందురోజే ఆర్థిక మంత్రి స్కాట్ బిసెంట్ 'చివరకు రెండు దేశాలూ ఒక్కటవుతాయి' అని మాట్లాడారు. అందరికన్నా ముందు ఏప్రిల్‌లోనే వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు మొదలెట్టిన భారత్... మే 1 లేదా జూన్ 1 కల్లా దానిపై సంతకాలు చేయాల్సిందని ఆయన చెబుతున్నారు. చర్చించు కుని ఒప్పందంపై సంతకాలు చేస్తారు తప్ప, తమకు నచ్చినట్టు రాసుకుని, ఒప్పందం పూర్తయినట్టేనని చెబితే అంగీకరించేదెవరు? ఇలాంటివి మాఫియా సామ్రాజ్యాల్లో చెల్లుబాటవుతాయి. నాగరిక ప్రపంచంలో సాధ్యపడదు. భారత్%-%అమెరికా సంబంధాలు ఆదినుంచీ సంక్లిష్టమైనవే. ఇందుకు అమెరికా తనను తానే నిందించుకోవాలి. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో పాకిస్తాన్‌కు సాయపడుతూ, మనల్ని చీకాకు పరిచేందుకు నిరంతరం ప్రయత్నించేది. ఆ దశ దాటి ఇరు దేశాల మధ్యా స్నేహం చిగురించి, దృఢమైన బంధంగా మారి దశాబ్దాలు దాటుతోంది. కానీ పాకిస్తాన్‌ను దువ్వటం ఆపలేదు. ఉగ్రవాద ఘటనలు జరిగినప్పుడల్లా మన దేశం డిమాండ్ చేస్తే తాత్కాలికంగా ఆర్థిక సాయం ఆపటం లేదా ఆయుధ సామగ్రి ఎగుమతి నిలిపినట్టు కనబడటం, ఆ తర్వాత పునరుద్ధరించటం అమెరికా దురలవాటు. మొన్నటికి మొన్న పెహల్గాంలో ఉగ్రవాదుల దుశ్చర్యపై ఒక్క మాట మాట్లాడటానికి నోరు పెగలని ట్రంప్, భారత్%-%పాక్ ఘర్షణల్ని ఆపానని స్వోత్కర్షకు పోవటం ఇప్పటికీ ఆపలేదు. సరిగదా పాక్ ఆర్మీ చీఫ్‌కు ఘన ంగా మర్యాదలు చేశారు. కెనడాలో జరిగిన జీ%-%7 శిఖరాగ్ర సదస్సు నుంచి రావాలన్న ఆహ్వానాన్ని మోదీ తిరస్కరించటం, తమ డెయిరీ ఉత్పత్తులనూ, జన్యుమార్పిడి ఆహార ఉత్పత్తులనూ అనుమతించాలన్న ఒత్తిడికి అంగీకరించకపోవటం ట్రంప్ కడుపుమంటకు కారణం. కానీ ముడిచమురు సాకు చెబుతున్నారు. భారత్‌లో 46 శాతం మంది సాగు రంగంపై ఆధారపడతారు. అమెరికాలో ఇది ఒక్క శాతమే. ఆ ఒక్కశాతం కోసం దేశ జనాభాలో సగంమంది ఆధారపడే రంగాన్ని ధ్వంసం చేయాలట! ఏమైతేనేం తాజా సుంకాల భారం మన దేశంనుంచి పోయే 66 శాతం ఎగుమతులపై తీవ్ర ప్రభావమే చూపగలదని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇందువల్ల ఈ ఏడాది, వచ్చే ఏడాది మన వృద్ధిపై 0.8 శాతం కోత పడవచ్చంటున్నారు. రత్నాభర ణాలు, దుస్తులు, వాహనాల విడిభాగాలు, స్టీల్, రొయ్యలు, తోలు ఉత్పత్తులు వగైరాలపై ప్రతికూల ప్రభావం ఉంటుందనీ, ఈ రంగాల్లో అనిశ్చితి ఏర్పడుతుందనీ అంచనా. లక్షలాదిమంది కార్మికుల ఉద్యోగాలకు ముప్పు కలగవచ్చు కూడా. ఈ ఎగుమతుల్ని వేరే దేశాలకు మళ్లించగలిగితే నష్టాన్ని తగ్గించుకోగలం. అదృష్టవశాత్తూ మనది ఎగుమతుల ఆధారిత ఆర్థిక వ్యవస్థ కాదు. అందుకే దేశ ప్రజానీకమంతా ఒక్కటై పట్టుదలగా ఇక్కడి ఉత్పత్తుల్ని ప్రోత్సహిస్తే ఈ గండాన్ని గట్టెక్కడం కష్టం కాదు.

# సంపాదకీయం

## సుప్రీం సందిగ్ధత ఎన్నికలకు శాపం

ఎన్నికల కమిషన్ (ఈసీ) ఇంతగా వివాదాస్పదమై పలచనైపోయిన సందర్భం ఇంతకుముందు ఎప్పుడూ లేదనుకుంటాను. ఒకవైపు ఎన్నికలు చేరువలో ఉన్న బిహార్‌లో ఉన్నట్టుండి ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో చేపట్టిన కార్యక్రమం అభాసుపాలవుతున్నది. ఇంకొకవైపు ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పరిశోధించి బయటపెట్టిన భారీ దొంగ ఓట్ల బండారం ప్రజాస్వామ్యానికి పెనుముప్పును సూచిస్తూ కమిషన్ తలదించుకోవలసిన పరిస్థితిని కలిగించింది. ఈ రెండు ఉదంతాల్లోనూ అది కేంద్ర పాలకుల చేతిలో కీలుబొమ్మగా మారిపోయింది. ఏ పార్టీ, లేదా ఏ శక్తి, వ్యక్తి ఒత్తిడికీ లొంగకుండా సర్వ స్వతంత్రంగా పని చేయడానికే ఈసీకి రాజ్యాంగ హోదా కల్పించారు. ఎన్నికల నిలువుటద్దంలో ప్రజల తీర్పును యథాతథంగా ప్రస్ఫుటింపజేయవలసిన గురుతర బాధ్యతను రాజ్యాంగ నిర్మాతలు దీనికి అప్పగించారు. అందుకు విరుద్ధంగా అది డూడూ బసవన్న అయిపోవడం ఎంతో ఆవేదన కలిగిస్తున్నది. శేషన్ హయాంలో మితిమించిన కాఠిన్యం, ఇప్పుడు శ్రుతిమించిన దాసోహం. ప్రజాస్వామ్యంలోని సున్నితత్వాన్ని హరించిన శేషన్‌ను భరించగలిగాం గాని, జ్ఞానేశ్ వెన్నెముకలేమి దుర్భరంగా ఉన్నదని ప్రజలు, విజ్ఞులు వాపోతున్నారు. రాజ్యాంగం 324 అధికరణ ఎన్నికల సంఘానికి ప్రాణం పోసింది. ఈ ఆర్టికల్ ప్రకారం పార్లమెంట్‌కు, రాష్ట్రాల శాసనసభలకు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు నిష్పాక్షిక, నిర్భయ వాతావరణంలో ఎన్నికలు జరిపించడం ఎన్నికల కమిషన్ ప్రధాన బాధ్యత. ఇంకా ఆయా ఎన్నికలకు ఓటర్ల జాబితాలను సిద్ధం చేయడం, ఎన్నికల్లో పార్టీలకు ప్రవర్తనా నియమావళి (కోడ్) విడుదల చేయడం, అభ్యర్థుల ప్రచార ఖర్చుపై పరిమితి విధించడం, ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల వంటి ఆధునిక సాంకేతిక సాధనాలను ప్రవేశపెట్టడం, నోటా మాదిరి విధానాలను చేర్చి ప్రజాస్వామ్య నైశిత్యానికి పదునుపెట్టడం, అభ్యర్థుల క్రిమినల్ నేపథ్యాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం ఎన్నికల కమిషన్‌కు గల ఇతర అధికారాలు. ఈ కమిషన్ 1950లో నెలకొన్నది. 1989లో ఓటింగ్ కనీస వయసును 21ఏళ్లకు బదులు 18 సంవత్సరాలు చేశారు. అప్పుడు తొలిసారిగా ఏకసభ్య కమిషన్ ముగ్గురు సభ్యుల వ్యవస్థగా మారింది. ఎన్నికల కమిషనర్లకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ఉండే జీతభత్యాలు, సర్వీస్ నిబంధనలు వర్తిస్తాయి. ఎన్నికల నిష్పాక్షికతను కాపాడి ఓటు పవిత్రతకు భంగం వాటిల్లకుండా చూడవలసిన అవసరాన్ని గుర్తించి ఎన్నికల సంఘాన్ని ఇంతటి ఉన్నత స్థానంలో ఉంచారు. ఇప్పుడు అందుకు విరుద్ధమైన పరిస్థితులు తలెత్తడం ఆందోళనకరం. ఎన్నికల కమిషన్ ఎంత నిష్పక్షపాతంగా ఉండాలో సుప్రీంకోర్టు అనేకసార్లు విశదీకరించింది. ఇంత ప్రాధాన్యం కలిగిన ఎన్నికల కమిషన్‌కు కమిషనర్లను నియమించే ప్రక్రియ చాలా కాలం పాటు కేంద్ర ప్రభుత్వం గుప్పెట్లో ఉంది. దానికి స్వస్తి చెప్పేందుకు సుప్రీంకోర్టు సాగించిన ప్రశంసాపాత్రమైన కృషి విఫలమై తిరిగి కేంద్రం గుత్తాధిపత్యానికే దారితీసింది. ఇదే ప్రస్తుత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్‌ను ఏరికోరి నియమించుకునే అధికారాన్ని మోదీ ప్రభుత్వానికి ఇచ్చింది. ఎన్నికల కమిషనర్లుగా సీనియర్ ఐఏఎస్‌లను, కేంద్ర కేబినెట్ సెక్రటరీలుగా పనిచేసిన వారిని, ఆ స్థాయి ఇతరులను నియమించేవారు. అందుబాటులోని ఇటువంటివారిలో తమకు ఇష్టులైన వ్యక్తులను సీఈసీలుగా, ఈసీలుగా ప్రధానమంత్రులు సిఫారసు చేయడం, వారిని రాష్ట్రపతి నియమించడం ఆనవాయితీగా చాలాకాలం పాటు కొనసాగింది. అయితే ఈ విధానాన్ని సవాలు చేస్తూ 2015లో రిటైర్డ్ ఐఏఎస్ అనూప్ బరన్వాల్ దాఖలు చేసిన జనహిత వ్యాజ్యం ఈ వ్యవహారాన్ని కీలకమైన మలుపు తిప్పింది. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియ, ఎవరి జోక్యానికీ అతీతంగా, పారదర్శకంగా ఉండేలా చూడాలని ఈ పిటిషన్‌లో కోరారు. అప్పటికున్న నియామక విధానం ఎన్నికల స్వచ్ఛతను, నిష్పాక్షికతను హరిస్తున్నదని పిటిషనర్ వాదించారు. వాస్తవానికి ఎలక్షన్ కమిషనర్ల నియామకానికి అనుసరించవలసిన పద్ధతిని నిర్దేశిస్తూ పార్లమెంటు ప్రత్యేక చట్టాన్ని చేయాలని రాజ్యాంగం 342(2) 53(3)(బి)లు సూచిస్తున్నాయి. అటువంటి చట్టం లేకపోవడాన్ని ఆసరా చేసుకుని కేంద్ర పాలకులు ఇంతటి ముఖ్యమైన విషయంలో నిరంకుశంగా వ్యవహరిస్తూ వచ్చారు. ఈ కేసును విచారణకు స్వీకరించిన జస్టిస్ కేఎం జోసెఫ్ ఆధ్వర్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 2023లో తీర్పు ఇచ్చింది. ఎన్నికల కమిషనర్ల నియామకానికి తగినవారిని రాష్ట్రపతికి సిఫారసు చేయడానికి ప్రధాని, ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)తో ఒక కమిటీని వేయాలని స్పష్టం చేసింది. పార్లమెంటు ఒక చట్టం చేసేవరకు ఈ కమిటీ కొనసాగాలని చెప్పింది. స్వేచ్ఛతో కూడిన, స్వచ్ఛమైన ఎన్నికలకు నిష్పాక్షిక సీఈసీ అత్యంత అవసరమన్న ధర్మాసనం సందేశానికి విరుద్ధంగా కేంద్రం అతి తెలివిని ప్రదర్శించింది. కమిషనర్లుగా నియామకానికి తగినవారిని సిఫార్సు చేసే కమిటీ నుంచి సీజేఐని తొలగిస్తూ పార్లమెంటు చేత చట్టం చేయించింది. ఈ చట్టం ప్రకారం ప్రధాని, ఒక కేంద్రమంత్రి, ప్రతిపక్ష నేతతో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకానికి పేర్లను సిఫారసు చేస్తుంది. ఆ విధంగా కేంద్ర పాలకులు ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో తమ నిరంకుశ నిర్ణయానికి దారి చేసుకున్నారు. ఈ చట్టాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ మధ్యప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జయా ఠాకూర్ 2024 జనవరిలో సుప్రీంకోర్టులో దావా దాఖలు చేశారు. ఆ తర్వాత 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్' దీనిని (ఎడిఆర్) సవాలు చేసింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాల ధర్మాసనం ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించింది. కానీ కేంద్ర చట్టంపై స్టే ఇవ్వడానికి నిరాకరించింది.

## ఈ మారణహోమం ఆగేదెలా?



'భార్యాభర్తలన్నాక ఇదంతా మామూలే కదా...' అన్నాడు గ్రేటర్ నోయిడాలో భార్యను హత్యచేసిన తర్వాత విపిన్ భాటీ అనే యువకుడు. బహుశా హైదరాబాద్‌లోని మేడిపల్లిలో గర్భిణిగా ఉన్న భార్యను గొంతు కోసి చంపి, మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కోసి మూసీ నదిలో పడేసిన మహేందర్‌రెడ్డిని అడిగినా... భద్రాద్రి జిల్లా అశ్వారావుపేటలో రెండేళ్లపాటు భార్యను మానసికంగా, శారీరకంగా హింసించి తిండి కూడా పెట్టకుండా మాడ్చి ఆమె మరణానికి కారణమైన నరేశ్‌బాబును అడిగినా... పెళ్లయిన మూడు నెలలకే భార్యను ఊపిరాడకుండా చేసి చంపేసిన వరంగల్ జిల్లాలోని గణేశ్‌ను అడిగినా... మహబూబ్‌నగర్ జిల్లాలో భార్యను హత్య చేసి పెట్రోల్ పోసి దహనం చేసిన శ్రీశైలంను అడిగినా ఇదే చెబుతాడు. కేవలం రెండు మూడు రోజుల వ్యవధిలో వేర్వేరు చోట్ల జరిగిన ఈ ఘటనలు సమస్య తీవ్రతను చాటుతున్నాయి. అదనపు కట్నం కోసమో, అనుమానంతోనో, తమకన్నా అధికంగా సంపాదిస్తున్నదనో భార్యల్ని హింసించడం, హతమార్చటం సర్వసాధారణంగా మారింది. అందుకే 'భార్యాభర్తలన్నాక ఇదంతా మామూలేగా...' అనగలిగాడు విపిన్. ఈ ఉదంతాలన్నిటిలో మధ్యవర్తులు రాజీ చేశారని, అంతా బాగానే ఉందనుకున్నామని, ఇంతలోనే ఘోరం జరిగి పోయిందంటూ తల్లి తండ్రులు బావురుమనటం చూస్తాం. ఒకపక్క ఐపీసీ సెక్షన్ 498%-%ఏ దుర్వినియోగానికి గురవుతున్నదంటూ పదేళ్ల క్రితం మొదలైన అలజడి పర్యవసానంగా 2014లో అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు కొన్ని మార్గదర్శకాలు జారీచేసింది. అటు తర్వాత అరెస్టులు తగ్గిపోయాయనీ, ఇది బాధిత మహిళలకు మరింత సమస్యాత్మకంగా మారిందనీ మహిళా సంఘాలూ, హక్కుల సంఘాలూ అభ్యంతరాలు చెప్పినా ఫలితం లేకపోయింది. ఇప్పుడు 498%-%ఏ భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్)లో సెక్షన్ 85గా వచ్చిచేరింది. జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) నివేదికల్లో ప్రస్తావించే వరకట్నం వేధింపు కేసుల సంఖ్య, వాటిల్లో నిందితులు నిర్దోషులుగా విడుదలవుతున్న వైనం చూపి రాజీకి వీలున్న నేరం (కాంపౌండబుల్ అఫెన్స్)గా మార్చాలని గతంలో ప్రయత్నాలు జరిగినా మహిళా ఉద్యమాలతో కేంద్రం వెనక్కి తగ్గింది. సమాజంలోనైనా, కుటుంబాల్లోనైనా మహిళలపై ఇలాంటప్పుడు నలుమూలల నుంచీ వచ్చే ఒత్తిళ్లు ఏ విధంగా ఉంటాయో అందరికీ తెలుసు. భర్త పూర్తిగా మారిపోయాడనీ, ఇకపై జాగ్రత్తగా మసలుకుంటాడనీ ఒత్తిళ్లు తెస్తే సులభంగా కరిగిపోయే భార్యలు కోకొల్లలు. భర్తపై కేసు పెట్టిందని చిన్నచూపు చూసే సమాజం, ఎలాగోలా కాపురాన్ని నిలబెట్టుకోవాలని అయినవారు బతిమాలటం, చంటిపిల్లలతో కోర్టుల చుట్టూ తిరగకతప్పని స్థితి, ఒంటరి మహిళగా బతకటం కష్టమన్న భయాందోళనలూ స్త్రీలు రాజీపడక తప్పనిస్థితిని కల్పిస్తున్నాయి. విచారణ పూర్తవుతున్న దశలో మాట మార్చటంవల్ల కేసులు వీగిపోతున్నాయి. దారుణ మేమంటే... కన్నకూతురిని హతమార్చాడన్న కోపం కూడా లేకుండా కొన్నిసార్లు తల్లితండ్రులు రాజీ పడుతున్నారు. డబ్బుల వల్లనో, బెదిరింపుల వల్లనో వెనక్కి తగ్గుతున్నారు. దేశంలో సామాజిక కట్టుబాట్లూ, సంప్రదాయాలూ మహిళల్ని కట్టిపడేసినంతగా మగవాళ్లను పట్టించుకోవటం లేదు. పర్యవసానంగానే ఈ హింసాత్మక ఘటనలు పదే పదే జరుగుతున్నాయి. జరుగుతున్న హింసతో పోలిస్తే పోలీస్ స్టేషన్లకూ, కోర్టులకూ వెళ్లే ఉదంతాల సంఖ్య అత్యల్పం. కులం పేరిట, మతం పేరిట 'పెద్దలు' రంగంలోకి దిగి భర్తను మందలించినట్టుగా, అతడు మారాడన్నట్టుగా చూపించి ఇకపై సమస్యలు రావని హామీ ఇస్తున్నారు. ఇప్పుడు కన్నుమూసిన యువతుల్లో అనేకులు ఆ నరకకూపాల్లోకి మళ్లీ ప్రవేశించి ప్రాణాలు కోల్పోయినవారే. ఇలాంటివి జరిగినప్పుడు గతంలో రాజీకి ప్రయత్నించిన 'పెద్దల్ని' కూడా బాధ్యులుగా చేరిస్తే తప్ప ఈ మారణ హోమం ఆగదు. దౌర్జన్యం చేయటం, హింసించటం చట్టం దృష్టిలో నేరం. ఆ నేరాన్ని పోలీసుల వరకూ పోనీయకుండా చేసి, నోళ్లు మూయించి రాజీకి ప్రయత్నిస్తున్న వారు కూడా నేరంలో భాగస్వాములే అని గుర్తించాలి. అసలు 2022 తర్వాత ఎన్‌సీఆర్‌బీ నివేదికలు కేంద్రం వెలువరించటం లేదు. కనీసం పోలీసుల వరకూ వస్తున్న కేసుల గణాంకాలైనా తెలియక పోతే సమాజాన్ని పీడిస్తున్న సమస్యపై కఠిన చట్టాలతోపాటు ఇతరత్రా ఏం చేయాలో ఆలోచించటం ఎలా సాధ్యం? విపిన్ లాంటివాళ్లు భార్యల్ని హింసించడం మామూలే అన్న ధోరణికి పోవటాన్ని చూసైనా తీరు మార్చుకోవాలి. మౌనంగా ఉండిపోయి మనమంతా పరోక్షంగా ఆ నేరాల్లో భాగస్వాములమవుతున్నామని గుర్తుంచుకోవాలి.

## విద్యారంగం విధ్వంసం-భవిష్యత్తు ప్రశ్నార్థకం



సమాజం సంస్కరించబడాలన్నా, సమసమాజ స్థాపన జరుగాలన్నా, సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజలు అభ్యున్నతి సాధించాలన్నా ఒక్క విద్యతోనే సాధ్యం. కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూజారి లేని గుడిలా, పంతులు లేని బడిలా తయారైంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య లభించక, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు కట్టలేక అనేక మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఒక్కో రంగాన్ని సంస్కరిస్తూ విద్యారంగంలో సమూల మార్పుల కోసం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విప్లవాత్మక అడుగులు వేసింది. వేయి గురుకులాలు, మోడల్ స్కూళ్లు కట్టించి కొత్త ప్రయత్నం చేసింది. మహాత్మా జ్యోతిబా పూలే విదేశీ విద్యా నిధి, ముఖ్యమంత్రి విదేశీ స్కాలర్‌షిప్ పథకం, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పేరుతో విదేశీ విద్యను అభ్యసించాలన్న ఎందరో పేద, మధ్యతరగతి విద్యార్థుల కలను సాకారం చేసింది. అలాగే అందరికీ కలలాంటి మెడికల్ విద్యను చేరువ చెయ్యడానికి జిల్లాకో మెడికల్ కాలేజీని నిర్మించింది. కానీ, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా తయారయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో మొదటి దఫా ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థులకు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత చెల్లించకపోవడంతో అర్థాంతరంగా చదువులు ఆపేసి సొంతగడ్డకు తిరిగొస్తున్నారు. గురుకులాల్లో కలుషిత ఆహారం, ఒత్తిడి ఇతర కారణాల వల్ల ఇప్పటికే వందకుపైగా చిన్నారులు మరణించారు. రెండేండ్ల రేవంత్ పాలనలో వెయ్యికి పైగా డిగ్రీ కాలేజీలు, రెండు వేల ప్రభుత్వ పాఠశాలలు మూసేశారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పూర్తిగా కనుమరుగైంది. ఇదీ కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనత. సీఎం రేవంత్ గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఏడాదికోసారి చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నెల నెలా చెల్లిస్తామన్నారు. కానీ, ఆ మాటలు నీటిమూటలయ్యాయి. ఆ నిర్ణయంపై ఇప్పటివరకు కనీసం సమీక్ష కూడా నిర్వహించలేదు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయకపోవడం వల్ల రాష్ట్రంలో పేరుగాంచిన కాకతీయ, శాతవాహన, మహాత్మాగాంధీ, పాలమూరు, తెలంగాణ వంటి విశ్వవిద్యాలయాలు సైతం సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేస్తున్నామని ప్రకటించి ఇప్పటికి ఐదు సార్లు వరుసగా పరీక్షలు వాయిదా వేశాయి. ఇంతకంటే దౌర్భాగ్యం ఇంకొకటి ఉంటుందా? స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా ఉండి కూడా సకాలంలో స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వల్ల ఇంటర్ పూర్తయిన విద్యార్థులు డిగ్రీ లేదా బీటెక్‌లో చేరాలన్నా, డిగ్రీ పూర్తయి పీజీలో చేరాలన్నా, ఇంకేదైనా పై చదువులు చదువాలన్నా తమ సొంత డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకోవలసిన దుస్థితి దాపురించింది. ఆఖరికి ప్రభుత్వ కళాశాలలు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ జమ కాకపోవటంతో విద్యార్థులు, తల్లిదండ్రుల ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఇలా అనేక సమస్యల వల్ల ఏకంగా ఒక జనరేషన్ విద్యార్థులు మొత్తం ఆగమయ్యే పరిస్థితి దాపురించింది. దేశ నిర్మాణానికి ఎంతో కీలకమైన విద్యారంగాన్ని ఇంతగా నిర్లక్ష్యం చేయడం అత్యంత దారుణం. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలి.

## రచ్చకెక్కుతున్న రాజ్యాంగ వ్యవస్థలు



దేశానికి మూల స్తంభాలైన చట్టసభలు, కార్యనిర్వాహక వ్యవస్థలు ఇటీవల తరచూ వివాదాస్పదమవుతున్నాయి. ఆ వ్యవస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పెద్దలు కొందరు గతి, శ్రుతి తప్పి వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. రాజ్యాంగ స్ఫూర్తితో తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తూ ఆదర్శప్రాయంగా ఉండవలసినవారు పరిధులను అతిక్రమిస్తున్నారు. వారికి రాజ్యాంగపరంగా సంక్రమించిన స్వతంత్ర ప్రతిపత్తి, విచక్షణాధికారాలు దారి తప్పుతున్నాయి. వరుసగా సంభవిస్తున్న ఈ అవాంఛనీయ పరిణామాలు పౌర సమాజాన్ని కలవర పరుస్తున్నాయి. దీంతో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన గణతంత్ర దినోత్సవానికి సార్థకత లేకుండా పోతుందేమోనని భయమవుతున్నది. గత మే నెలలో సాక్షాత్తు భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకడ్ న్యాయస్థానాలపై విరుచుకుపడిన తీరు ప్రజలను నిరుత్తరులను చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించి నివేదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆమోదముద్ర వేయకుండా విపరీతమైన కాలయాపన చేయడాన్ని సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం దాకా వెళ్లింది. ఈ నేపథ్యంలో సుప్రీం తీర్పు చెప్తూ రాష్ట్రపతి ముందుకువచ్చిన బిల్లులపై మూడు నెలల్లోపు, రాష్ట్రపతికి నివేదించాల్సిన బిల్లులపై గవర్నర్ నెలలోపు నిర్దిష్ట కాలపరిమితిలో నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసిం ది. లేకుంటే ఆ బిల్లులు గవర్నర్ లేదా రాష్ట్రపతి ఆమోదం పొందినట్టుగానే భావించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది. వివిధ రాష్ట్రాలలో ఆయా అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులు చట్టరూపం దాల్చే క్రమంలో తలెత్తుతున్న విపరీత ధోరణులకు ఇదొక హెచ్చరిక. అంతేకాదు, తిరిగి రెండవసారి అసెంబ్లీ పంపిన బిల్లు గవర్నర్ ఆమోదించాల్సిందేనని తీర్పుచెప్పింది. ఈ తీర్పు మమ్మాటికీ సమంజసమైనది. కానీ, ఈ తీర్పు ఎందుకనో ఏ మాత్రం సంబంధం లేని అప్పటి రాజ్యసభ అధ్యక్షుడు, ఉపరాష్ట్రపతి అయిన జగదీప్ ధన్‌కడ్‌కు అసహనాన్ని కలిగించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్-142 ప్రకారం న్యాయవ్యవస్థకు సంక్రమించిన అధికారాలు ప్రజాస్వామ్య శక్తులపై అణ్వాయుధ క్షిపణి కాకూడదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో దొరికిన నోట్ల కట్టల వ్యవహారం సంగతేమిటని ఎదురుదాడికి దిగారు. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న ధన్‌కడ్ సుప్రీంకోర్ట్ తీర్పుపై ఆ స్థాయిలో స్పందించిన వైనం ఒక సంచలనాన్ని సృష్టించింది. విశేషమేమంటే పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా ధన్‌కడ్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ముప్పు తిప్పలు పెట్టా రు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతిరూపమైన చట్టసభలు లేదా సభ్యులు వివిధ సందర్భాల్లో స్పీకర్, గవర్నర్ చర్యలపై కోర్టులను ఆశ్రయించే దారులు నానాటికి విస్తరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ముంబైలో మహారాష్ట్ర బార్ కౌన్సిల్ సభలో మాట్లాడుతూ%ొ% చట్టసభలు, కార్యనిర్వాహక వర్గం, న్యాయవ్యవస్థల మధ్య సమన్వయం ఉండాలని ఆ మూడింటికంటే రాజ్యాంగం సర్వోన్నతమైనదని స్పష్టం చేశారు. చట్టసభలకు సంబంధించి ఇటీవల సుప్రీం వెలువరించిన రెండు సంచలన తీర్పులకూ కేం ద్ర బిందువు తెలంగాణ కావడం విశేషం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు 10 మంది అధికార కాంగ్రెస్ వైపు జారుకున్న వివాదం ఒకటైతే, గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీల నియామక ఉదం తం రెండవది. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు ఫిర్యాదులు అంది నెలలు గడుస్తున్నా ఉలు కు పలుకు లేకపోవడంతో బీఆర్ఎస్ న్యాయస్థానాలను ఆశ్రయించింది. ఆ ఫిరాయింపు ఎమ్మెల్యేల వివాదంపై నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఇక తెలంగాణ స్పీకర్ నిర్ణయం కోసం దేశ ప్రజానీకం ఆసక్తిగా ఎదురుచూస్తున్నది. కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను నియమిస్తూ గవర్నర్ జారీచేసిన ఉత్తర్వులను సుప్రీం కోర్టు ఇటీవల రద్దుచేసింది. ఈ వ్యవహారంలో గవర్నర్ చర్య పట్ల కోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది. అయితే, ఈ కేసులో వెలువడే తుది తీర్పు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాల చరిత్రలో కొత్త అధ్యాయం కాగలదని న్యాయ నిపుణులు ఆశిస్తున్నారు. దేశ చరిత్రలో అధికారం కోసం, రాజకీయాల కోసం జరిగే పార్టీల పెనుగులాటలో దశాబ్దాలుగా తలదూరుస్తున్న గవర్నర్ల అసెంబ్లీ స్పీకర్ల పాత్ర తరచుగా వివాదాగ్రస్థమవుతున్నది. గవర్నర్లను నియమించేది రాష్ట్రపతి అయినప్పటికీ నిర్ణయించేది కేంద్ర మంత్రివర్గం. అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వాలు తమ పార్టీకి చెందినవారికి లేదా విధేయులకు రాజకీయ పునరావాసంలో భాగంగా గవర్నర్‌ల నియామకాలు చేస్తున్నాయి. రాజకీయాలకు అతీతమైన పెద్ద మనుషులను గవర్నర్లుగా నియమించాలన్న సర్కారియా కమిషన్ సిఫారసు అటకెక్కింది. పూర్వాశ్రమ రాజకీయ వాసనలు వదలని గవర్నర్లు తమ చర్యలతో యథాశక్తి స్వామిభక్తిని ప్రకటిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న వారి సమూహంలో లేని పార్టీల పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను సతాయించే కొందరు గవర్నర్ల వ్యవహార శైలి నిరంతరంగా వివాదాలకు కారణమవుతున్నది. ఎన్నికైన మరుక్షణం నుంచి అసెంబ్లీలో అందరి పెద్దగా మన్ననలు పొందాల్సిన స్పీకర్ నిర్ణయాలు వివిధ సందర్భాల్లో తీవ్ర వివాదాలకు దారితీశాయి. పూర్వాశ్రమ రాజకీయ సంబంధాలను పూర్తిగా తెంచుకోలేని బలహీనత స్పీకర్ వ్యవస్థను వెంటాడుతున్నది. ఈ అనర్థాలకు మరో కారణం స్పీకర్లకు, గవర్నర్లకు సంక్రమించిన విచక్షణాధికారం. ఆ అధికారానికి హేతుబద్ధమైన పరిధి, పరిమితి ఉంటే బాగుండేది. రాజ్యాంగ నిర్మాతలు స్పీకర్, గవర్నర్ వ్యవస్థలకు అపారమైన గౌరవం ఇచ్చారు. వారిపై నమ్మకం ఉంచారు. అందుకనే విచక్షణాధికారాల లోతుల్లోకి పోలేదు. ముందు కాలాలలో ఇలా రకరకాల వైపరీత్యాలు సంభవిస్తాయని వారనుకోలేదు. ఇంత జరిగినా కేంద్రం సుప్రీం కోర్టులో ఒక అఫిడవిట్ దాఖలు చేస్తూ బిల్లుల ఆమోదం విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ల నిర్ణయాలకు కాల పరిమితి విధించడం తగదని నివేదించింది. దేశంలోని అత్యున్నత రాజ్యాంగవ్యవస్థల మధ్య వైవిధ్యం సరే, వైరుధ్యం మంచిది కాదు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని విచక్షణాధికారాల విషయంలో సమంజసమైన విధివిధానాల రూపకల్పనకు పార్లమెంటు ఒక రాజ్యాంగ సవరణకు ముందుకురావాలని ప్రజాస్వామ్య ప్రియులు, న్యాయశాస్త్ర కోవిదులు కోరుకుంటున్నారు. కేశవానంద భారతి వర్సెస్ కేరళ ప్రభుత్వం కేసు నుంచి నిన్నమొన్నటి తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపు, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకం కేసుల వరకు వివిధ కీలక సందర్భాల్లో కోర్టులు ఒక అడుగు ముందుకువేసి ప్రజాస్వామ్యాన్ని పదిలపరిచాయి. త్వరలో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తొలగించిన 65 లక్షల ఓటర్ల వ్యవహారంలో వివరాలు కోరుతూ సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌కు జారీచేసిన ఆదేశాలు దేశవ్యాప్తంగా పెను దుమారం సృష్టిస్తున్నాయి. ఏదేమైనా రాజ్యాంగ వ్యవస్థలు రచ్చకెక్కడం, న్యాయవ్యవస్థను బలహీనపరచాలనుకోవడం దేశానికి క్షేమదాయకం కాదు. కొసమెరుపు: ఇటీవల తమిళనాడులోని మనోన్మణియన్ సుందరనార్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో జీనా జోసెఫ్ అనే విద్యార్థిని గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా తీసుకోవడానికి నిరాకరించారు. అదేమని మీడియా ప్రశ్నించగా, 'గవర్నర్ తమిళనాడు రాష్ట్రానికి, ప్రజలకు వ్యతిరేకి. అందుకే అని సమాధానమిచ్చారు. ఇదే సంక్షోభానికి సంకేతం?

# గిడుగు స్ఫూర్తితో తెలుగు భాషా దినోత్సవం




అక్షర విజేత జీలుగుమిల్లి: దర్భగూడెం గ్రామంలోని సెయింట్ పీటర్ అండ్ పౌల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ ఎల్. అమల కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు గారికి నివాళులర్పించారు. తెలుగు ఉపాధ్యాయులు కొప్పుల వెంకన్న, ఉపాధ్యాయురాలు పి. పుష్ప మాట్లాడుతూ, గిడుగు పంతులు ప్రారంభించిన వ్యావహారిక భాషా ఉద్యమం వల్లే విద్యార్థులు సులభంగా విషయాలను అవగాహన చేసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు తెలుగు భాష ఆకృతంలో కూర్చుని వినూత్నంగా తెలుగు ప్రాముఖ్యతను తెలియజేయడం విశేషం. తెలుగు భాషను ప్రోత్సహించడంలో అందరూ తమ వంతు కృషి చేయాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.

# సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడిగా వి వీరశేఖర్ ఎన్నిక

### విద్యార్థి ఉద్యమ నేత నుండి నేడు రాష్ట్ర సమితి సభ్యుడిగా ఎన్నిక కావడం సంతోషకరం



అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో : 2025 ఆగస్టు 23 నుంచి 25 వరకు ఒంగోలు లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలలో కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం నుండి మొదటిసారిగా రాష్ట్ర కౌన్సిల్లోకి ఎన్నిక కావడం ఆయన ఆనందం వ్యక్తం చేశారు 1996 లో బ్రహ్మంగారిమఠం నందు పదవ తరగతి చదువుతున్న క్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరి సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల తో పాటు పాఠశాల కళాశాల విద్యార్థి సమస్యలపై విద్యారంగ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పనిచేసేవారని 2002లో ఏఐఎస్ఎఫ్ బద్వేల్ ఏరియా అధ్యక్షుడిగా అనంతరం చదువు కడప నగరంలో ఉంటూ మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ (ఎం.ఏ) వరకు చదువుకుని బద్వేల్ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ కోసం పని చేస్తూ 2014 సిపిఐ ఏరియా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గ వ్యాప్తంగా కార్మిక కర్షక వ్యవసాయ కూలీల కోసం ఉద్యమిస్తూ నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తున్న క్రమంలో 2015లో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికై నాటి నుండి నేటి వరకు ఈ ప్రాంత నిర్మాణ బాధ్యతలు చూస్తూ 2016 నుండి ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడానికి భూ పోరాటాలు నిర్వహించి బద్వేలు పోరుమామిళ్ల ప్రాంతాల్లో ఐదు కాలనీలు ఏర్పడ్డానికి ప్రధాన పాత్ర పోషించాలని ఈ ప్రాంతంలో ఉన్న పార్టీ నాయకులు తనకు పూర్తిస్థాయిలో సహకారం అందించడంతోనే సాధ్యమైందని ఇంకా రాబోవు రోజుల్లో ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం భూమికోసం భూపోరాటం నిర్వహించి గ్రామీణ ప్రాంతాల నివసిస్తున్న వ్యవసాయ కూలీలు దళితులు పేదలకు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి రెండు సెంట్లు ఇంటి స్థలం కోసం అనేక పోరాటాలు నిర్వహించాల్సినటువంటి పరిస్థితులు ఉన్నాయని బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఆయన కోరారు దశాబ్దాల తరబడి కడప జిల్లాతో మమేకమైన బద్వేల్ ప్రాంతాన్ని రాజంపేటలో కలుపుతామని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం సరైనటువంటి చర్యకాధని కడప జిల్లాలోని బద్వేల్ ప్రాంతం ఉండాలని ప్రజా విష్యం మేరకు పాలకులు ఆలోచించాలని ఆయన కోరారు.

# భార్య పిల్లలు కనిపించలేదంటూ భర్త పిర్యాదు




అక్షర విజేత పెందుర్తి:: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధి నాయుడు తోట దరి బంటాకాలనీ లో నివాసం ఉంటున్న ఉల్లాపు రత్నాకర్ (27) తన భార్య శైలజ(26) కుమార్తె లిస్సీ(6) కుమారుడు రిషి కుమార్ (2)గత 2025జులై 20 సాయంత్రం నుండి ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయిరని నేటికీ వారి ఆచూకీ లేదని పెందుర్తి పోలిసులకు పిర్యాదు చేసారు,దీంతో పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,వీరి ఆచూకీ ఎవ్వరికైనా తెలిసినయోడల పెందుర్తి దర్యాప్తు అధికారి ఎం.ఎస్.ఐ శాంతారావు కు సమాచారం ఇవ్వగలరని పోలీసులు కోరారు, సమాచారం ఇవ్వాల్సిన నెం 8978975523 పోలీస్ స్టేషన్ నెం 9676797314

# చంద్రబాబు కు సాదర స్వాగతం పలికిన సురేంద్ర



అక్షర విజేత అనకాపల్లి:: తేదేపా జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు విశాఖ లొ పర్యటన నిమిత్తం ప్రత్యేక హెలికాప్టర్లో శుక్రవారం విశాఖ చేరుకున్నారు,ఈ సందర్భంగా రాష్ట్ర గవర కార్పోరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర చంద్రబాబు ను కలిసి సాదర స్వాగతం పలికారు.

# అంగరంగ వైభవంగా స్వామివారి స్వాతి హెూమం

### ????వేదమంత్రాలతో పులకించిన సింహగిరి::

### ????భక్తజన సందోహంతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం::



అక్షర విజేత. సింహాచలం:: దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా నిలిచిన సింహాద్రి శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామివారి స్వాతి హెూమం మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది,సింహగిరి అంతా భక్తజన హర్షధ్వానాలతో, హరినామస్మరణతో కోలాహలంగా మారింది,స్వామివారి జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకుని మొత్తం 49 జంటలు ప్రత్యక్ష, పరోక్షంగా స్వాతి హెూమంలో పాల్గొని పుణ్యఫలాన్ని పొందారు, తెల్లవారుజామునే ఆలయ అర్చకులు ప్రభాత ఆరాధనలు నిర్వహించిన అనంతరం ఆలయ ఉత్తర రాజగోపురం కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా ఆస్థాన మండపాన్ని అలంకరించి, ఒకవైపు గోవిందరాజు స్వామి, మరోవైపు సుదర్శన చక్ర పెరుమాళ్ ను ప్రతిష్టించి వేదమంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా కార్యక్రమాలు చేపట్టారు,ఆలయ స్థానాచార్యులు డా.టి.పి. రాజగోపాల్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు కలశారాధన, మండపారాధనలు,బింబారాధనలు నిర్వహించారు,అనంతరం నృసింహ స్వామి అష్టోత్తర శతనామావళి పూజ భక్తులచే జరిగి, ప్రత్యేక పూజలు గావించబడ్డాయి,అగ్ని ప్రతిష్టాపన, పంచశుక్త పఠనం, నృసింహ సుదర్శన మూలమంత్రాల అవహన శాస్త్రోక్తముగా జరిగి, మహా పూర్ణాహుతి అనంతరం పవిత్ర జలాలతో ఆలయ ప్రదక్షిణ చేసి భక్తులకు తీర్థప్రోక్షణ గావించారు, వేదపండితుల ఆశీర్వచనాల తరువాత భక్తులకు యజ్ఞప్రసాదం పంపిణీ చేయబడింది ఆలయ వర్గాలు ప్రత్యేక ఏర్పాట్లులో భాగంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించారు, ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు,పర్యవేక్షణాధికారి బరువు సత్య శ్రీనివాస్ పర్యవేక్షణలో సిబ్బంది అప్రమత్తంగా సేవలందించారు, ఈ మహెూత్సవంలో పాల్గొని,సింహాద్రినాధుడి దివ్యదర్శనం అనంతరం తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

# విశాఖ బీచ్ లో డబుల్ డెక్కర్ బస్సులు ప్రారంభం

### హాప్ ఆన్ హాప్ అఫ్ బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు::




అక్షర విజేత విశాఖ బ్యూరో:: విశాఖలో పర్యాటకానికి మరింత ఆకర్షణ జోడిస్తూ డబుల్ డెక్కర్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది,విశాఖ బీచ్ రోడ్డులో హాప్ ఆన్ %-% హాప్ అఫ్ డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు,ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం కొంత దూరం ప్రయాణించారు,బస్సు నుంచే బీచ్ లో ఉన్న పర్యాటకులకు అభివాదం చేశారు, పర్యాటకులకు కొత్త అనుభవం కలిగేలా ఈ బస్సులో ప్రయాణం ఉంటుందని సీఎం అన్నారు, ప్రత్యేకంగా పర్యాటకుల కోసం అందుబాటులోకి వచ్చిన ఈ బస్సులు 24 గంటల పాటు ఒకే



టికెట్తో ప్రయాణించే సౌకర్యం కల్పించనున్నాయి,టికెట్ ఛార్జీ రూ.500గా నిర్ణయించగా, అందులో సగం మొత్తాన్ని ప్రభుత్వం భరించనుంది. కేవలం రూ.250/- లకే 24 గంటల పాటు హాప్ ఆన్ %-% హాప్ ఆఫ్ బస్సులో పర్యాటకులు ప్రయాణం చేయవచ్చని సీఎం చంద్రబాబు ప్రకటించారు,పౌరులు, పర్యాటకులు పర్యావరణ హితంగా ప్రవర్తించాలని, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు,విశాఖ బీచ్లను ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పౌరులంతా సహకరించాలని కోరారు,మరోవైపు గత పాలకులు విశాఖను రాజధాని చేస్తామని చెప్పినా, వారి అవసరం లేదని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. రోడ్లపై గుంతలు పెట్టిన పాలకులు వాటిలోనే కొట్టుకుపోయారని విమర్శించారు, ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు,దీని ద్వారా విశాఖ భారత్కే టెక్నాలజీ హబ్గా ఎదుగుతుందని అన్నారు,

### మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ

మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం తెలిపారు,ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలతో పోటీ పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హెూంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత, టూరిజం శాఖ మాత్యులు కందుల దుర్గేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నాదెండ్ల పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్

### శాంతిభద్రతల పరిరక్షణ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన మరియు నేర నియంత్రణే ప్రథమంగా జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది విధులు నిర్వర్తించాలి





అక్షర విజేత నాదెండ్ల : పల్నాడు జిల్లా ఎస్పీకంచి.శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలి. దీర్ఘకాలిక పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి. పెండింగ్ కేసులను తగ్గించాలని, దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీ పై దృష్టి సారించాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు మరింత చేరువ కావాలి అని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన పిటిషన్ లను త్వరితగతిన విచారించి పూర్తి చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, సిబ్బంది పనితీరును,మొత్తం రికార్డులను ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్,కేసు డైరీలను, రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా యస్.పి చిలకలూరి పేట రూరల్ సర్కిల్ సిఐ కి మరియు నా దెండ్ల ఎస్సైకి పలు సూచనలు చేశారు. విచారణలో ఉన్న కేసుల యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి క్షుణ్ణంగా పరిశీలించారు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని, తగిన సూచనలు సలహాలను చేశారు. పోలీస్ స్టేషన్ నందు సి సి టి ఎన్ ఎస్ పనితీరు గురించి ఎస్సై ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విచారణ దశలో ఉన్న పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్ కు గల కారణాలు తెలుసుకుని, వాటి విచారణ వేగవంతం చేయడానికి పలు సూచనలు చేసారు. రౌడీషీటర్ లపై నిరంతర ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ కేసుల సిడి ఫైల్స్ ను, ఇతర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసారు. పెండింగ్ లో ఉన్న కేసులను ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన పూర్తిచేయాలని, ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. నాదెండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో విజుబుల్ పోలీసింగ్ నిర్వహించి అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా చూడాలని, సమస్యలు ఉండే ప్రదేశాలను గుర్తించి బీట్లను పెంచి గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. అక్రమ మద్యం, అక్రమ ఇసుక, గంజాయి మొదలైన నిషేధిత పదార్థాల అక్రమ రవాణా, నిల్వలపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామ/వార్డు సచివాలయాల పోలీసుల సహకారంతో మహిళలపై జరుగుతున్న నేరాల అరికట్టడంపై దృష్టి పెట్టి, వాటిని అరికట్టాలని తెలిపారు.అంతే కాకుండా సైబర్ నేరాలు,ముఖ్యంగా లోన్ యాప్ ల మోసాలు, ఫోక్సో నేరాలపై విస్తృతంగా అవగాహన కలిగించాలని ప్రత్యేకంగా ఆదేశించినారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది యొక్క యోగక్షేమాల విషయంలో ఎటువంటి సమస్య ఉన్నా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందే వ్యవస్థకు వెన్నెముక అని తెలియజేసారుఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రూరల్ సి.ఐ బి .సుబ్బ నాయుడు , నాదెండ్ల పోలీస్ స్టేషన్ యస్.ఐ జి.పుల్లారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వేద స్కూల్లో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు




అక్షర విజేత చిలకలూరిపేట : స్థానిక చిలకలూరిపేట వేద స్కూల్లో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు .తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మా తెలుగు తల్లికి మల్లెపూదండ అనే పాటతో ప్రారంభించబడింది .ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు శ్రావ్యముగా ఆలపించిన శతక పద్యాలు అందరినీ అలరించాయి .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీస్వరూప విద్యార్థులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలి అనే సూక్తి మనం గుర్తుకు తెచ్చుకోవాలని మాతృభాషలో ప్రతిభ సాధించినట్లయితే ఉన్నతమైనటువంటి శిఖరాలను అధిరోహించటం సులభం అవుతుందని తెలిపారు. అలాగే అకడమిక్ డైరెక్టర్ సత్య దీప్తి తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేస్తూ మాతృభాషలో ప్రతిభ లేనిచో ఇతర భాషలలో రాణించలేము. అందుకే తెలుగు భాషలో ప్రతిభను కనబరిస్తే దానిద్వారా సాంకేతిక విద్యలో సామర్థ్యం వెలికి తీయటానికి ఎంతైనా ఉపకరిస్తుంది. తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేస్తూ వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి గురించి తెలియజేశారు .అలాగే జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . క్రీడా దినోత్సవాన్ని జరుపుకోవడానికి ముఖ్యమైన ఉద్దేశ్యము ఏమిటంటే జాతీయ హాకీ క్రీడా కారుడైన ధ్యాన్ చంద్ చూపిన క్రీడా స్ఫూర్తి ప్రతి విద్యార్థికీ చాలా అవసరం. మన జాతి పతాకాన్ని ప్రపంచ వీధులలో రెపరెపలాడించినటువంటి క్రీడాకారుడు ధ్యాన్ చంద్ అని తెలిపారు. అలాగే పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్ తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడలు విద్యార్థులకు మానసిక ఆరోగ్యాన్ని కాకుండా శారీరక ఆరోగ్యాన్ని కూడా కలిగిస్తుందని అన్నారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ డేనియల్ మాతృభాష గురించి విద్యార్థులకు తెలియజేస్తూ చక్కనైన ,తీయనైన ,సంగీత యోగ్యమైనది మధురమైనది మనతెలుగు భాష అని కొనియాడారు .మన మాతృభాష విదేశీ పరిపాలనతో కొంత వెనుకంజ వేచినప్పటికీ గ్రాంధికభాషను వ్యవహారికంలోకి మార్చడానికి అనేక వ్యయ ప్రయాసలు పొంది తెలుగుకు ఒక మంచి గుర్తింపు తెచ్చిన గిడుగు రామ్మూర్తి యొక్క సేవ నిరూపమానం. అందుకే ఈనాడు ఆయన పుట్టినరోజును తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవాలని ఆనవాయితీగా మారింది . జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం మన అదృష్టం ఎందుకంటే జాతీయస్థాయిలో హాకీ క్రీడకు గుర్తింపును తీసుకొచ్చిన క్రీడాకారుడే ధ్యాన్ చంద్ వారి క్రీడా స్ఫూర్తి వారి పట్టుదల ఆత్మవిశ్వాసము ప్రతి క్రీడాకారునికి అత్యంత అవసరము,అప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలుగు హెచ్ ఓ డి వేదాంతం పార్థసారథి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పి మనోహర్ తెలుగు ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# విమాన నగర్ లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ



అక్షర విజేత గోపాలపట్నం:: దివంగత మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డా.నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని శుక్రవారం విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం 91వ వార్డు విమానం నగర్ డబల్ రోడ్డులో విశాఖ ఎంపీ శ్రీ భరత్, నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విమాన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా ఎంపి శ్రీ భరత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయికత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు, అలాగే ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కాలనీ వెల్ఫెర్ సంఘం సభ్యులను అభినందించారు, ఆంధ్రప్రదేశ్ లొ పెదవాడికి సంక్షేమ పథకాలు అందించిన మొదటి వ్యక్తి నందమూరి తారక రామారావు అన్నారు, కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, విమాన్ నగర్ కాలనీ అధ్యక్షులు , జిల్లా తెదేపా కార్యదర్శి గొట్టిపాటి వెంకట సురేష్ కుమార్, అబ్దుల్ బషీర్,వి.శ్రీకాంత్, పి హరికృష్ణ, యుఎస్ బ్రహ్మేశ్వరరావు,ఎం సత్యనారాయణ,రావి కృష్ణ,ఎస్ వేణు బాబు,ఎస్ సత్యనారాయణ రాజు, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అది కర్మ యోగి అభియాన్ ద్విదిన శిక్షణ కార్యక్రమం



అక్షర విజేత జీలుగుమిల్లి: ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన "ఆది కర్మయోగి అభియాన్" ద్విదిన శిక్షణా కార్యక్రమం ఈ రోజు విజయవంతంగా ముగిసింది.ఈ రెండు రోజుల శిక్షణలో వివిధ విభాగాల సిబ్బందికి ప్రతిస్పందనాత్మక పాలన సేవా భావం, పారదర్శకత, కర్తవ్యనిబద్ధత, ప్రజలతో అనుబంధం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడింది. ఈ శిక్షణలో ముఖ్యంగా ఉద్యోగులు ప్రజల సమస్యలను సమయానుకూలంగా, సానుభూతితో, పారదర్శకంగా పరిష్కరించే పద్ధతులు నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు మరియు అంకన్నగూడెం, రాచన్నగూడెం, స్వర్ణవరిగూడెం, తాటియాకులగూడెం, వంకావారిగూడెం గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం



అక్షర విజేత విశాఖ బ్యూరో: ఆరిలోవ లాస్ట్ బస్ స్టాప్ వద్ద సరిగమ బార్ అండ్ రెస్టారెంట్ సమీపంలో పి చిన్నారావు (42) అనే వ్యక్తి ఒంటిపై పెట్రోల్ వేసుకొని శు క్రవారం ఉదయం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు,కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆరిలోవ పోలీసులు తెలిపారు,స్థానికులు మంటలను ఆర్పివేసి 108 లో కేజీహెచ్ కి తరలించారు,ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు

అక్షర విజేత విశాఖ బ్యూరో:: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు పొడిగిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు,ప్రస్తుతం ఆగస్టు 31 వరకు అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు,1 సెప్టెంబర్, 2025 నుండి 30 నవంబర్, 2025 వరకు లేదా నూతన అక్రిడేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు అమలులో ఉంటాయని హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గణపవరంలో గణపతి ఊరేగింపు సంబరాలు




అక్షర విజేత గణపవరం: నాదెండ్ల మండలంలోని గణపవరం గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ గణపతి ఉత్సవాలను పురస్కరించుకొని అత్యంత కోలాహలంగా రమణీయంగా ఆనందోత్సవాలతో గణపతి పూజలు చేసుకుని నాదెండ్లలో కొలువై ఉన్నటువంటి విగ్నేశ్వర స్వామి గుడి దగ్గరకు ఊరేగింపుగా బయలుదేరారు. ఈ సందర్భంగా వినాయకుని యొక్క లడ్డు ప్రసాదాన్ని వేలంపాట పెట్టగా పెదవల్లి నాగమల్లేశ్వరరావు 22 వేలకు లడ్డును పాడి స్వామి వారి యొక్క కృపకు పాత్రుడైనారు. ఈ కార్యక్రమంలో గణపవరంలో ని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షులు కె ల్లంపల్లి అచ్చయ్య సొసైటీ చైర్మన్ పెంట్యాలశేషయ్య, టిడిపి సీనియర్ నాయకులు గాలి బుచ్చయ్య ,జంపని వెంకటేశ్వరరావు, కాట్రురోశయ్య సొసైటీ సీఈఓ పెదవల్లి లక్ష్మయ్య నన్నపనేని టరిష్ మరియు శ్రీ వీరాంజనేయ దేవస్థాన కమిటీ అలాగే శ్రీ విఘ్నేశ్వర స్వామి ట్రాక్టర్ అసోసియేషన్ గణపవరం లిఫ్ట్ ప్రెసిడెంట్ పెదవల్లి రాము లు ఎంతో శ్రమించి కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించిన . అందరికీ మరియు శ్రేయోభిలాషులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఉత్సవాలలో నాదెండ్ల పోలీసు శాఖ వారు తమ వంతు సహాయ సహకారములతో ఎటువంటి అలజడులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టీ తిమ్మాపురం గ్రామం వైఎస్ఆర్సిపి నుండి టిడిపిలో పలువురు యనమల సమక్షంలో చేరిక....



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే యనమల దివ్య కు ముస్లిం పెద్దలు పరిపూర్ణ మద్దతు ప్రకటించారు.రేపటి పంచాయితీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించి జననేత్రికి గిఫ్ట్ ఇస్తామని ఇవాళ కూటమిలో చేరిన తుని మండలం టి.తిమ్మాపురం ముస్లిం నేతలు తెలుగుదేశం పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడికి మాటిచ్చారు.తిమ్మాపురం కూటమి సీనియర్ నేతలు కాపారపు అబ్బులు, అత్తి అచ్యుతరావు,పోల్నాటి కృష్ణ,అత్తి వెంకట సుబ్బారావు, అత్తి వెంకట రమణ ఆధ్వర్యంలో ఈ గ్రామానికి చెందిన ముస్లిం నేతలు వైకాపా గుడ్ బై చెప్పి యనమల సమక్షంలో కూటమిలో చేరారు.ముస్లిం నాయకులు షేక్ సోనా సాహెబ్, షేక్ కోటి బాబు, షేక్ మీరా సాహెబ్, షేక్ పండు, షేక్ దర్గా, షేక్ దొర, షేక్ అబ్దుల్లా, షేక్ బుల్లి వెంకన్న, షేక్ బాజ్జీ, షేక్ గౌస్ బాషా, షేక్ ఫాతిమా బేబీ, షేక్ నాగూర్, పురుషోత్తం రామచంద్రమూర్తి, లకు యనమల రామకృష్ణుడు కూటమి కండువాలు వేసి ఆహ్వానించారు.ఈసందర్భంగా యనమల మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు.

## ఫిల్మ్ నగర్ భూ కేటాయింపుపై లోకేష్ హామి



అక్షర విజేత విశాఖ బ్యూరో: వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ భూ కేటాయింపు దస్త్రంలో దొర్లిన పొరపాటు సరి చేస్తామని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు,మధురవాడ వి కన్వెన్షన్ లో ఫిల్మ్ నగర్ ప్రతినిధులు శుక్రవారం లోకేష్ ను కలిశారు,ఫిల్మ్ ఇండస్ట్రీ విశాఖ రావాలనే ఉద్దేశంతో 2015లో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారని చెప్పారు,తిమ్మాపురం రామానాయుడు స్టూడియో వద్ద 5 ఎకరాల భూమిని లీజు పద్ధతిన ఏడాదికి రూ.10 లక్షలకు కేటాయించారు,అయితే లీజు గడువును ఆ ఉత్తర్వుల్లో ఎక్కడా పేర్కొనకపోవడంతో సాంకేతక సమస్య వచ్చింది,దీనిపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇప్పటికే తనతో మాట్లాడారని.. లీజు గడువును నిర్దేశిస్తూ 5 ఎకరాల భూమిని కేటాయిస్తామని లోకేష్ ప్రకటించారు,లోకేష్ ను కలిసిన వారిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు చంద్రమౌళి ప్రసాద్ (కిన్ను), కోశాధికారి బాలాజీ, కమిటీ ప్రతినిధులు శ్రీహరి, హరివర్మ ఉన్నారు.

## ముఖ్యమంత్రికి ఎయిర్ పోర్టులో ఆత్మీయ వీడ్కోలు





అక్షర విజేత విశాఖ బ్యూరో: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు,శుక్రవారం విశాఖపట్నం లో పలు కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదే రోజు సాయంత్రం 4:53 గంటలకు తిరుగు పయనమయ్యారు, విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి,హోంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత,నగర మేయర్ పీలా శ్రీనివాసరావు,ప్రభుత్వ విప్ గణబాబు,శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు,బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్ రాజు,కె.సూర్య నాగ సన్యాసిరాజు,విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్,జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్,పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ,డిసిపి మేరీ ప్రశాంతి,విశాఖ ఆర్డీవో పి. శ్రీలేఖ,ఇతర అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు.

## ఈనెల 31న ప్రశాంతినగర్ శ్రీ గణేష్ ని మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమం



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట : శ్రీ మహా గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా పట్టణంలోని ప్రశాంతి నగర్ లో (బృందావనం) శ్రీ వరసిద్ధి వినాయకుని మండపం వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఇందులో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ గణేశుని పూజించే తరించారు. ఈ సందర్భంగా ఈనెల 31 తేదీ (ఆదివారం మధ్యాహ్నం) 11 గంటల నుండి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటి నిర్వాహకులు తెలిపారు. శ్రీ గణేష్ ని నవరాత్రి మహోత్సవాలో భాగంగా నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులంతా పాల్గొని శ్రీ వరసిద్ధి వినాయకుని దర్శించి అన్న ప్రసాదం స్వీకరించాలని ప్రశాంతినగర్ శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటి నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## బిహెచ్ కోట గ్రామంలోఘనంగా శ్రీ శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు...



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గంకోటనందూరు మండలం, భీమవరం కోట గ్రామంలో శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు ఘనముగా జరిగినవి.ఈ గ్రామం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది వివిధ ప్రాంతాల్లో దేశ విదేశాలలో ఉన్న బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు అమ్మవారిని పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామ పొలిమేరలో ఉన్న అమ్మవారి ఆలయమునకు గ్రామంలోని మహిళలు పెద్దలు పిల్లలు ఒక్కసారిగా వెళ్లి పసుపు కుంకుమలు సమర్పించారు. కళ్ళు మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులు, బాణాసంచా కాల్పులు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా గ్రామానికి ఇలవేల్పు శ్రీ మరిడమ్మ అమ్మవారిని మక్కార్తి వచ్చిన గురువారం ఈ పండుగ జరుపుకుంటామని, మా గ్రామానికి సంబంధించిన వారు దేశ విదేశాల్లో ఉన్నా ఈ పండుగ రోజున వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని, అందువలన మా గ్రామంలో ఉన్న ప్రజలు పాడిపంటలు, ఆయురారోగ్యాలు, పిల్లాపాపలతో, విద్యా ఉద్యోగాలు, సుఖసంతోషాలతో ఉన్నారని తెలియజేశారు. ఈరోజు ఈ జాతర మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెంటకోట భాస్కర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ప్రజలు సహకారంతో ఘనంగా నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధా మోహన్ వెంకటరావు, ఆళ్ల పరమేశ్వరరావు, మామిడాడ అప్పారావు,పెతకంశెట్టి బుచ్చిబాబు, పెతకంశెట్టి రామ సత్యనారాయణ, ఆడారి శ్రీను,సిమ్మనపూడి నూకరాజు, నిట్ల రమణ,ఆళ్ళ ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయంలో తెలుగు బాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం

అక్షర విజేత ఎమ్మిగనూరు : జవహర్ నవోదయ విద్యాలయంలో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవాలు ఘనంగా జరిగాయని బనవాసి నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి గారు ఒక ప్రకటనలో తెలిపారు. నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి గారు మాట్లాడుతూ ప్రతియేటా ఆగస్టు 29న తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా వేమన, సుమతీ శతకాలు వంటి పద్యాలు, కవితలు, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు, నృత్య పోటీలు నిర్వహించి ప్రోత్సాహకాలు అందించి విద్యార్థులకు తెలుగు భాషపై మమకారం పెంచే విధంగా కృషి చేస్తున్నాము. ప్రపంచీకరణ వలన పిల్లలను ఆంగ్ల మాధ్యమములో చదివించటానికి ఎక్కువ మంది తల్లిదండ్రులు





ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతము కేవలం 27% మంది పిల్లలు మాత్రమే తెలుగు మాధ్యమములో చదువుతున్నారని తెలియజేసారు.అలాగే జాతీయ క్రీడా దినోత్సవం భారత ప్రభుత్వం 2012లో మేజర్ ధ్యాన్ చంద్ పుట్టిన రోజు (ఆగస్టు 29) మరియు ఆయన సాధించిన విజయాలను గుర్తుగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు తెలియజేసారు. తెలుగు అధ్యాపకులు కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన భాష మనది. 'తెలుగు భాష తియ్యదనం.. తెలుగు జాతి గొప్పదనం.. తెలుసుకున్నవాళ్లకి తెలుగే ఒక మూలధనం' అంటూ సినీకవులు పొగిడిన భాష మన తెలుగు భాష. 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా కీర్తి పొందిన మన తెలుగు భాష, అమ్మ లాంటి మాతృభాష వెలుగు మసకబారుతున్న సమయంలో.. వెలుగుబాట చూపించేందుకు అనేక మంది కృషి చేశారు. వారిలో ప్రముఖులు గిడుగు వెంకట రామ్మూర్తి. వాడుక భాష ఉద్యమానికి ఆద్యులు, బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు గిడుగు రామ్మూర్తి (గిడుగు రామమూర్తి పంతులు) ఎనలేని కృషి చేశారు. ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తుగా గిడుగు రామ్మూర్తి జయంతిని మాతృ భాషా దినోత్సవంగా జరుపుకోవడం మన ఆనవాయితీ.



విద్యార్థుల ప్రసంగాలు, నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యస్. పి. అబ్దుల్ రెహ్మాన్, పద్మజానాన్సీ, శిరీష, శశికిరణ్, లోకనాడు,ప్రభాకర్,వెంకటేష్, జ్యోతిర్మయి, వెంకటయ్య, రవిశంకర్, సుచరిత, హరీష్ కుమార్ మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమానలని జయప్రదం చేసారు.

ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఇట్లు
ప్రిన్సిపాల్
(ఈ .పద్మావతి)

## శారీరిక ధృడత్వానికి క్రీడలు దోహదం

శశి కళాశాల ప్రిన్సిపల్ ఇస్మాయిల్





అక్షర విజేత, పశ్చిమగోదావరి జిల్లా, బ్యూరో (తాడేపల్లిగూడెం) క్రీడల వలన విద్యార్థులలో క్రమశిక్షణతో బాటు, శారీరక ధృడత్వం కూడా కలుగుతుందని విద్యార్థుల మధ్య ఐక్యమత్యం పెరుగుతుందని శశి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మొహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ లో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం 2కె రన్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ మాట్లాడారు. క్రీడ విజేతలకు పతకాలను ప్రధానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో(తణుకు) పట్టణంలోని చైతన్య పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏజీఎం పార్థసారథి, కోఆర్డినేటర్ రామారావు, పెదన ఉపాధ్యాయులు నాగరజిని, తెలుగు ఉపాధ్యాయులు బసవచారి విద్యార్థులకు తెలుగు భాష ఔన్నత్యం గొప్పదనం గురించి వివరించారు. గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. వ్యవహారిక భాషా ఉద్యమానికి ఆయన ప్రధాన గ్రాంధికంలో ఉన్నటువంటి తెలుగును వ్యవహార కీకరణ చేసి అందరికీ సులభంగా అర్థమయ్యేలా చేసిన మహనీయుడు రామ్మూర్తి పంతులని కొనియాడారు. ముఖ్యంగా ఆయన సవరల కోసం ప్రత్యేక లిపిని తయారుచేసి సవర నిఘంటువుని రూపొందించారన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు, గురజాడ అప్పారావు కి మంచి స్నేహితుడనీ ఈయన ఎన్నో అపూర్వమైనటువంటి గ్రంథాలను మనకి అందించారని చెప్పారు. ఒక భాషావేత్తగా రచయితగా వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడిగా ఆయన స్థానాన్ని ఎవరు కూడా చెరిపివేలేతన్నారు. అలాంటి మహనీయుడు 1940 సంవత్సరంలో 77వ ఏటా మరణించారని ఆయన మరణించినప్పటికీ కూడా ఆయన చేసినటువంటి సేవలు మనం మరువలేనివని అన్నారు. తెలుగు భాషను ప్రేమిద్దాం. తెలుగు తీపిదనాన్ని అందరికీ పంచుదాం తెలుగు భాషకు వందనం అంటూ విద్యార్థులతో నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ శ్రీనివాసరావు, సి ఇన్చార్జ్ మణికంఠ, ప్రైమరీ ఇంచార్జ్ మాధురి, తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాయకరావుపేట న్యూ కాలనీలో ఘనంగారి శ్రీ వర సిద్ధ వినాయక నవరాత్రి మహోత్సవాలు





శ్రీ గణేశుని ఉత్సవ మండపం వద్ద వైభవంగా కుంకుమార్చన పూజ

అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట : పట్టణంలోని రాజు గారి బీడులో గల న్యూ కాలనీలో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు,మాలా ధారకులు దోమాడ సుందరరావు ఆధ్వర్యంలో శ్రీ గణేశుని నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ గణేశుని ఉత్సవ మండపం వద్ద గాడేపల్లి రామకృష్ణ శర్మ (చంటి) వేద మంత్రోశ్చరణల నడుమ అధిక సంఖ్యలో హాజరైన మహిళ భక్త జనాలతో శుక్రవారం కుంకుమార్చన పూజ వైభవోపేతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ గణేశుని ఆలయంలో కొలువైన శ్రీ వరసిద్ధి వినాయకుని ప్రతిమకు అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆ తర్వాత భక్త జనాలకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కూర్చో కమిటీ నిర్వాహకులు, శ్రీ వరసిద్ధి వినాయకుని మాలా ధారకులు నూకరాజు,శ్రీనివాస్,బాబూరావు,శ్రీను,గణేష సహా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతే రాజు.రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది







అక్షర విజేత విజయవాడ రూరల్ రిపోర్టర్ : అన్నదాతలకు పెట్టుబడి సాయం రూ.20.19 కోట్లు ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్,రైతే రాజు...రైతు లేనిదే రాజ్యం లేదు...రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. దీన్ని ఆచరిస్తూ కూటమి ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ఒక్కో రైతుకు పెట్టుబడి సాయంగా రూ.7 వేలు తొలి విడతగా అందజేసింది.దీనికి కృతజ్ఞతగా నేడు గొల్లపూడి లో రైతు సోదరులు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించడం శుభపరిణామం.అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' పథకం వర్తింపుకు కృతజ్ఞతగా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో శాసనసభ్యుని వారి కార్యాలయం నుంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు రైతులు శుక్రవారం ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనే స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతులను ఉత్సాహపరిచారు. ట్రాక్టర్ల ర్యాలీ తో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ..రైతులకు ఐక్యతకు, కూటమి ప్రభుత్వానికి మద్దతుకు ప్రతీక ఈ ట్రాక్టర్ల ర్యాలీ అని పేర్కొన్నారు.మైలవరం నియోజకవర్గంలో సుమారు 30 వేల మంది అన్నదాతలకు రూ.20.19 కోట్ల రూపాయలు 'పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేశారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ కింద మైలవరం నియోజకవర్గంలో రూ.15.12 కోట్లు రైతుల ఖాతాలో జమ, దాదాపు 30,241 మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పీఎం కిసాన్ యోజన కింద మైలవరం నియోజకవర్గంలో రూ.5.07 కోట్లు రైతుల ఖాతాలో జమ, దాదాపు 25,336 మంది రైతులకు లబ్ధి కలిగిందన్నారు.అన్నదాత సుఖీభవ ఈ పథకం ద్వారా అర్హులైన చిన్న, సన్నకారు రైతులకు సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం మూడు విడతలుగా అందించనున్నారని వెల్లడించారు.మొదటి విడతగా రూ.5,000లు ఒక్కో రైతు ఖాతాలో రూ.7,000 జమ అయ్యాయి.దీనివల్ల రాష్ట్రంలో 46.86 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరింది. రైతు సోదరుల తరపున ప్రధాని మోడీ కి, సీఎం చంద్రబాబు కి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వున్నా సూపర్ సిక్స్ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి జంపాల సీతారామయ్య, గొల్లపూడి మార్కెట్ చైర్మన్ నారా వాసు,ఎన్డీఏ కూటమి, కార్యకర్తలు,మైలవరం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నారు.

## గణపవరంలో గణపతి ఊరేగింపు సంబరాలు



అక్షర విజేత గణపవరం : నాదెండ్ల మండలంలోని గణపవరం గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ గణపతి ఉత్సవాలను పురస్కరించుకొని అత్యంత కోలాహలంగా రమణీయంగా ఆనందోత్సవాలతో గణపతి పూజలు చేసుకుని నాదెండ్లలో కొలువై ఉన్నటువంటి విగ్నేశ్వర స్వామి గుడి దగ్గరకు ఊరేగింపుగా బయలుదేరారు. ఈ సందర్భంగా వినాయకుని యొక్క లడ్డు ప్రసాదాన్ని వేలంపాట పెట్టగా పెదవల్లి నాగమల్లేశ్వరరావు 22 వేలకు లడ్డును పాడి స్వామి వారి యొక్క కృపకు పాత్రుడైనారు. ఈ కార్యక్రమంలో గణపవరంలో ని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షులు కె ల్లంపల్లి అచ్చయ్య సొసైటీ చైర్మన్ పెంట్యాలశేషయ్య, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ కాట్రు శ్రీనివాసరావు టిడిపి సీనియర్ నాయకులు గాలి బుచ్చయ్య ,జంపని వెంకటేశ్వరరావు, కాట్రురోశయ్య సొసైటీ సీఈఓ పెదవల్లి లక్ష్మయ్య నన్నపనేని టరిష్ మరియు శ్రీ వీరాంజనేయ దేవస్థాన కమిటీ అలాగే శ్రీ విఘ్నేశ్వర స్వామి ట్రాక్టర్ అసోసియేషన్ గణపవరం లిఫ్ట్ ప్రెసిడెంట్ పెదవల్లి రాము లు ఎంతో శ్రమించి కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించిన . అందరికీ మరియు శ్రేయోభిలాషులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఉత్సవాలలో నాదెండ్ల పోలీసు శాఖ వారు తమ వంతు సహాయ సహకారములతో ఎటువంటి అలజడులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కాప్రా లో టీం శివ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణనాథుని పూజలు



అక్షర విజేత, కాప్రా: మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని కాప్రా ఓల్డ్ విలేజిలో టీం శివ ఆధ్వర్యంలో గణనాథుని పూజలు అంగరంగ వైభవంగా జరుగుతున్నవి. గోగిఖరు శివకుమార్ సమాజసేవే కాకుండా అనేక విధాలుగా పేదల పెన్నిధిగా అనేక బస్తీలలో సమాజ సేవతో పాటు అనేక విధాల సమాజసేవ చేస్తున్నాడు. దానితోపాటు దాదాపుగా గత కొన్ని సంవత్సరాలుగా వినాయకుడు సేవలో నిమగ్నమయ్యాడు. అలా అవ్వడమే కాకుండా తన ద్వారా అనేక మందికి ఉపాధి కల్పిస్తూ మంచి చెడులపై పోరాటం చేస్తూ ఒక ఆదర్శ నాయకుడిగా నిలుస్తూ కాపురలో తనకంటూ ఒక స్థానం సంపాదించుకున్నాడు. పార్టీలకు సంబంధం లేకుండా సమాజ సేవే దృక్పథంతో ముందుకు సాగుతున్నాడు. టీం శివ ఆధ్వర్యంలో ఎంతో మంది ఉపాధి పొందుతున్నారు. దీనిలో భాగంగా తన సోదరుడు అక్షయ మోటార్స్ నడిపిస్తూ పలు విధాలుగా అనేక వాహనాలు అందుబాటులోకి తీసుకువస్తూ సరసమైన రేటుకు అందిస్తూ సామాన్యులకు సైతం ఫోర్ వీలర్ వాహనాలను అందిస్తున్నాడు అంతేకాకుండా శివకుమార్ తన సోదరులు కలిసి కప్పులో పుణ్య మంచి పనులు చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.



# దానిమ్మ పండు కాదండోయ్.. ఆకులతో బోలెడు లాభాలు







దానిమ్మ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖ్యంగా రక్త హీనత సమస్యతో బాధపడుతున్నవారికి ఇది బెస్ట్. దానిమ్మ పండు హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగు పరుస్తుంది. అంతే కాకుండా దీనిని ప్రతి రోజూ తినడం వలన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే చాలా మంది దానిమ్మ పండుతోనే చాలా ప్రయోజనాలు అనుకుంటారు. కానీ అలా అనుకుంటే పప్పులో కాలు వేసినట్లేనంట. దానిమ్మపండుతో కంటే ఆకులతో బోలెడు ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. అవి ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు.

**1 / 5**

దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట.

**2 / 5**

అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట. అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట.

**3 / 5**

అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట.

**4 / 5**

వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు) వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు)

# ఈ టీ తాగితే పళ్లు పుచ్చిపోవు బ్యాక్టీరియా కూడా పారిపోతుంది



మన నోటి ఆరోగ్యం అనేది మన శరీర ఆరోగ్యం ఎంత బాగుందో చెప్పే అద్దం లాంటిది. నోరు శుభ్రంగా లేకపోతే పళ్ళ సమస్యలే కాకుండా.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె జబ్బులు, షుగర్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి ఆహారం కూడా తినాలి. కింద చెప్పిన పదార్థాలను రోజూ మీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు బలంగా ఉండటమే కాకుండా చిగుళ్ళను కూడా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పాలు, పెరుగు, జున్ను వంటి పాల పదార్థాలలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పళ్ళ పై ఉండే ఎనామెల్ అనే బలమైన పొరను గట్టిగా చేస్తాయి. దాంతో పళ్ళు బలంగా తయారవుతాయి. రోజూ ఒక కప్పు పాలు లేదా పెరుగు తీసుకోవడం ద్వారా పళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. యాపిల్, జామపండు, క్యారెట్ లాంటి పండ్లను నమలడం వల్ల నోటి లోపల ఉండే చెడు బ్యాక్టీరియాను తొలగించవచ్చు. ఇవి కేవలం పళ్ళకు మాత్రమే కాకుండా.. చిగుళ్ళకు కూడా మంచి చేస్తాయి. ఈ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల చిగుళ్ళ నుండి రక్తం కారడం, చిగుళ్ళలో మలినాలు చేరడం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూర, బచ్చలికూర, కాలే వంటి ఆకుకూరలలో విటమిన్ %ూ%, విటమిన్ కాల్షియం, ఫోలేట్ వంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి చిగుళ్ళకు అవసరమైన పోషకాలను అందించి ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడతాయి. ఆకుకూరలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల నోటి దుర్వాసన కూడా తగ్గుతుంది. గ్రీన్ టీలో కాటెచిన్స్ అనే సహజ రసాయనాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను అడ్డుకుంటాయి, వాపులను తగ్గిస్తాయి. నోటి లోపల ఏర్పడే చిగుళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రతి రోజు ఒకసారి గ్రీన్ టీ తాగడం వల్ల పళ్ళు పుచ్చిపోకుండా కాపాడుకోవచ్చు. బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ మాత్రమే కాకుండా.. నువ్వులు, శనగలు వంటి విత్తనాలు కూడా కాల్షియం, ప్రొటీన్లతో నిండి ఉంటాయి. ఇవి పళ్ళ కణాలను బలంగా చేయడంతో పాటు, శక్తిని కూడా ఇస్తాయి. పళ్ళ మీద పేరుకుపోయే మలినాలను శుభ్రం చేయడానికి కూడా సహాయపడతాయి. సాల్మన్, మాకెరెల్ వంటి చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చిగుళ్ళలో ఏర్పడే వాపును తగ్గించే సహజ ఔషధం లాగా పనిచేస్తాయి. పళ్ళ నొప్పులు, ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి సహాయపడతాయి. నోటి ఆరోగ్యం బాగుండాలంటే కేవలం బ్రష్ చేయడం, మౌత్ వాష్ వాడటంతో సరిపోదు. మంచి ఆహారపు అలవాట్లు కూడా చాలా ముఖ్యమైనవి. పైన చెప్పిన పదార్థాలను వీలైనంత వరకు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు ఆరోగ్యంగా, బలంగా ఉంటాయి.

# అబ్బాయిలకు త్వరగా బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా ఈ చిన్న తప్పులే కారణం..



అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం.. జుట్టు సమస్యలు అమ్మాయిలకు మాత్రమేకాదు అబ్బాయిలకు కూడా వస్తాయి. నిజం చెప్పాలంటే.. అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం. వీటికి షాంపూ లేదా నూనె రాయడం చేస్తే సరిపోదు. జుట్టు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. జుట్టులో తేమను నిర్వహించడానికి, పొడిబారడాన్ని తొలగించడానికి కొన్ని సహజ నివారణలను ఉపయోగించాలి. ఇది పొడి జుట్టును వదిలించుకోవడమే కాకుండా చుండ్రు వంటి సమస్యలను క్రమంగా నయం చేస్తుంది. దీని కోసం మీకు ఖరీదైన సెలూన్ చికిత్సలు తీసుకోవల్సిన అవసరం లేదు. ఇంట్లో ఈ కింది సింపుల్ చిట్కాలు ట్రై చేయండి.. మీకు ఉంగరాల జుట్టు ఉంటే.. అది పొడిబారడం త్వరగా జరుగుతుంది. ప్రతిరోజూ మీ జుట్టుకు షాంపూ చేయడం వల్ల జుట్టు నుంచి సహజ నూనెలు తొలగిపోతాయి. అందుకే వారానికి రెండుసార్లు మాత్రమే షాంపూ చేసి, మిగిలిన రోజుల్లో మీ జుట్టును నీటితో కడిగితే సరిపోతుంది. జుట్టును సూర్య కిరణాల నుండి రక్షించుకోవాలి. కిరణాలు చర్మాన్ని మాత్రమే కాకుండా జుట్టు బయటి పొరను కూడా దెబ్బతీస్తాయి. ఈ పొర జుట్టు తేమను అసురక్షితంగా ఉంచుతుంది. అందుకే బయటకు వెళ్ళేటప్పుడు టోపీ లేదా స్కార్ఫ్ ఉపయోగించాలి. తద్వారా మీ జుట్టు ఎండ నుంచి రక్షించబడుతుంది. ఉప్పు లేదా క్లోరిన్ కలిగిన నీరు వినియోగిస్తే.. అది నెమ్మదిగా జుట్టులోని తేమను తొలగిస్తుంది. దీని ప్రభావాలను తగ్గించడానికి, నిమ్మకాయ నీరు లేదా ఆపిల్ సైడర్ వెనిగర్ తో జుట్టును శుభ్రం చేసుకోవడం మంచిది. వేడి నీరు జుట్టును డ్రై అయ్యేలా చేస్తుంది. తల నుండి తేమను పీల్చుకుంటుంది. కాబట్టి మీ తల స్నానం చేయడానికి ఎల్లప్పుడూ చల్లని లేదా సాధారణ ఉష్ణోగ్రత కలిగిన నీటిని వాడటం మంచిది. ఇది జుట్టు మెరుపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. షాంపూ ఉపయోగించిన తర్వాత జుట్టులో తేమను లాక్ చేయడానికి లీవ్-ఇన్ కండిషనర్ భలేగా పనిచేస్తుంది. దీన్ని జుట్టుకు అప్లై చేసి 20-30 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత నీటితో శుభ్రం చేసుకోండి. ఇది జుట్టు పెరుగుదలను ప్రేరేపించడం ప్రారంభిస్తుంది. పొడిబారడాన్ని తగ్గిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించాలని గుర్తుంచుకోండి.

# చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి



చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం.. నేటి కాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం లేదని బాధపడే వారికి నిపుణులు చక్కని పరిష్కారం చూపుతున్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా సులభమైన పద్ధతుల్లో ఇంటి వద్దనే వీటిని ట్రై చేయవచ్చు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**ఆహారం విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

నిజానికి, మనం తినే ఆహారం మన జుట్టు, చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల చర్మం ఆరోగ్యంగా, తాజాగా, ప్రకాశవంతంగా కనిపించాలంటే, జుట్టు బలంగా, పొడవుగా అందంగా ఉండాలంటే పోషకాహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా ఆహారంలో విటమిన్ అధికంగా ఉండే గుడ్లు, పెరుగు వంటివి చేర్చుకోవాలి.

**ఆముదం నూనె**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు బయటి నుండి జుట్టును పోషించడానికి ఆముదం భలేగా పనిచేస్తుంది. ముందుగా ఓ చిన్న గిన్నెలో నాలుగు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె తీసుకోవాలి. దానిలో కొన్ని మెంతులు వేసి బాగా మరిగించాలి. చల్లారాక రాత్రి పడుకునే ముందు ఈ నూనెను తలకు పట్టించాలి. మరుసటి రోజు ఉదయం షాంపూతో తలస్నానం చేయాలి. రాత్రిళ్లు ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం క్రమంగా తగ్గుతుంది. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. . . అరగంట తర్వాత షాంపూతో తల స్నానం చేయాలి. ఇది తలపై కొత్త జుట్టు పెరగడానికి సహాయపడుతుంది.చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు.

# ఇవి తింటే ఫుల్ ఎనర్జీగా ఉంటారు..! అలసట ఎక్కడికో ఎగిరిపోతుంది..!



పుట్టగొడుగులు మన ఆరోగ్యాన్ని చాలా రకాలుగా బాగు చేయగల శక్తి ఉన్న సహజ ఆహార పదార్థాలు. వీటిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో మంచి ప్రయోజనాలు వస్తాయి. వీటిలో ఉండే ప్రత్యేక పోషకాలు శరీరాన్ని లోపలి నుంచి బలంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మన రోగనిరోధక శక్తిని బలంగా చేస్తాయి. శరీరాన్ని హాని చేసే చెడు పదార్థాల నుండి కాపాడి, వ్యాధులను తట్టుకునే శక్తిని ఇస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే సహజ పోషకాలు శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండెకు సంబంధించిన జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. బరువు తగ్గాలనుకునే వాళ్ళకు పుట్టగొడుగులు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందుకే డైటింగ్ చేసేవాళ్ళు వీటిని తినడం మంచిది. ఇవి తిన్న తర్వాత తొందరగా ఆకలి వేయదు. తక్కువ ఆహార పదార్థాల్లో విటమిన్ %ఱ% ఎక్కువగా ఉంటుంది. వాటిలో పుట్టగొడుగులు ఒకటి. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. పుట్టగొడుగుల్లో విటమిన్ %దీ1, దీ2, దీ3, దీ5, దీ%6 వంటివి చాలా ఉంటాయి. వీటివల్ల శరీర శక్తి పెరిగి, అలసట తగ్గుతుంది. కొన్ని పరిశోధనల ప్రకారం.. పుట్టగొడుగుల్లో క్యాన్సర్ వ్యతిరేక గుణాలు ఉంటాయని భావిస్తున్నారు. ఇవి శరీర కణాలను కాపాడి క్యాన్సర్ రాకుండా నిరోధించగలవు. పుట్టగొడుగులు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు ఆరోగ్యానికి మంచి పోషకాలు వీటిలో ఉన్నాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలంగా చేయడంలో ముఖ్యంగా పనిచేస్తాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందుకే షుగర్ ఉన్నవాళ్లకు ఇవి మంచివి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఫైబర్ తో పాటు సెలెనియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉండటం వల్ల పుట్టగొడుగులు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. చెడు పదార్థాలు బయటకు వెళ్లే ప్రక్రియను వేగంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే విటమిన్లు, మినరల్స్ వల్ల చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది, జుట్టు అందంగా మెరుస్తుంది. పుట్టగొడుగులను రెగ్యులర్ గా ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి శక్తి, మనసుకు ప్రశాంతత, శరీరం శుభ్రంగా ఉండటం అన్నీ కలుగుతాయి. అయితే, శుభ్రంగా ఉంచిన, సరిగ్గా వండిన పుట్టగొడుగులనే తినడం మంచిది.

# బాదం ఎక్కువగా తింటున్నారా..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..?



బాదం పప్పు చాలా మంచి పోషకాలు ఉన్న ఆహారం. దీనిలో ఉండే విటమిన్లు, మినరల్స్, మంచి కొవ్వుల వల్ల శరీరానికి శక్తి వస్తుంది. ఆకలిని కూడా అదుపులో ఉంచుతుంది. అయితే ఏ ఆహారాన్నైనా ఎక్కువగా తింటే మంచిది కాదు.. కొన్ని సమస్యలు రావచ్చు. ముఖ్యంగా బాదం పప్పును ఎక్కువ తింటే కొన్ని చెడు ప్రభావాలు తప్పవు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. బాదం ఎక్కువగా తినడం వల్ల కొందరికి అలర్జీలు రావచ్చు. దీనిలో ఉండే ప్రోటీన్లు, నూనె పదార్థాలు శరీరానికి సరిపడకపోతే దద్దుర్లు, చర్మంపై ఎరుపు రంగు మచ్చలు, అలర్జీ లాంటి సమస్యలు ఏర్పడవచ్చు. బాదం పప్పులో కొంతవరకు నూనె ఎక్కువగా ఉంటుంది. దీన్ని ఎక్కువ తింటే జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది. ఇది కొన్నిసార్లు కడుపు నొప్పి, వాంతులు లేదా వికారం లాగా కనిపించవచ్చు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో ఎక్కువ తింటే ఈ సమస్యలు మరింత ఎక్కువగా ఉండవచ్చు. బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దానితో పాటు కొవ్వు పదార్థాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఒక పరిమితికి మించి తింటే శరీరంలో ఎక్కువ కేలరీలు చేరి కొవ్వుగా పేరుకుపోయే అవకాశం ఉంది. ఇది చాలా కాలానికి బరువు పెరగడానికి కారణమవుతుంది. బాదం పప్పులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. తక్కువగా తింటే ఇది అరుగుదలకు మంచిది. కానీ ఎక్కువగా తింటే గ్యాస్ రావడం, కడుపు బరువుగా అనిపించడం, కడుపు నిండిన ఫీలింగ్ వల్ల అసౌకర్యం కలగడం లాంటి సమస్యలు వస్తాయి. ఫైబర్ త్వరగా అరక్కపోవడం వల్ల ఈ రకమైన సమస్యలు ఉంటాయి. బాదంలో ఆక్సలేట్స్ అనే పదార్థాలు ఉండే అవకాశం ఉంది. ఇవి ఎక్కువైతే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఇప్పటికే కిడ్నీ సమస్యలు ఉన్నవారు బాదం ఎక్కువగా తినడం మానుకోవడం మంచిది. బాదం తొక్కతో తినడం వల్ల లేదా సరిగ్గా శుభ్రం చేయని బాదాలు తినడం వల్ల శరీరంలో సైనైడ్ వంటి హానికరమైన పదార్థాలు చేరే ప్రమాదం ఉంది. ఇది తక్కువగా ఉన్నా ఎక్కువగా తినడం వల్ల శరీరంపై చాలా కాలం పాటు ప్రభావం చూపవచ్చు. బాదం ఆరోగ్యానికి కచ్చితంగా మంచిది. కానీ ఎక్కువగా తింటే శరీరానికి హానికరమే. రోజుకు 5 నుంచి 6 బాదం పప్పులు మాత్రమే మితంగా తీసుకోవడం మంచిది.

# ఈ పండు అన్ని సమస్యలకు పరిష్కారం..! తిని మస్తు లాభాలు పొందండి..!



పైనాపిల్ అనేది తీపి రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు. ఇందులో శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది తినడం వల్ల శక్తి లభిస్తుంది. ఆరోగ్య నిపుణుల మాట ప్రకారం ఈ పండు ఎన్నో సమస్యలకు పరిష్కారంగా మారుతుంది. రోజూ కొంతమేర తినడం వల్ల ఆరోగ్యపరంగా మంచి మార్పులు కనపడతాయి. గుండె ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యం. పైనాపిల్ తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండే అవకాశం పెరుగుతుంది. ఇది గుండె పని తీరును సమతుల్యంగా ఉంచే విధంగా పని చేస్తుంది. గుండె బలహీనత తగ్గి శక్తి పెరగడానికి సహాయపడుతుంది. వయసు పెరిగే కొద్దీ గుండె బలంగా ఉండటం అవసరం కాబట్టి ఈ పండు ఉపయోగపడుతుంది. జీర్ణక్రియ సరిగా లేకపోతే ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. పైనాపిల్ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగవుతుంది. ఇందులో ఉండే ఎంజైములు ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడతాయి. గ్యాస్, కడుపు బరువుగా ఉండటం వంటి సమస్యలు తగ్గుతాయి. రోజూ తక్కువ మోతాదులో ఈ పండును తినడం మంచిది. మన శరీరాన్ని రక్షించే రోగనిరోధక శక్తి బలంగా ఉండాలి. పైనాపిల్ తినడం వల్ల శరీరం తక్షణం వేడి, జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్ల నుంచి బయటపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ %జ% శరీరానికి రక్షణగా పనిచేస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. వృద్ధాప్యం వచ్చిన తరువాత ఎముకలు బలహీనపడుతుంటాయి. పైనాపిల్ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. ఇది దినచర్యలో భాగంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఎక్కువ. ఇందులో ఉండే మాంగనీస్ అనే ఖనిజం ఎముకల నిర్మాణంలో కీలకంగా పని చేస్తుంది. ఈ పండు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు తగ్గాలనుకునే వారు ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవాలి. పైనాపిల్ తక్కువ క్యాలరీలు కలిగి ఉండటం వల్ల ఈ పండును తిన్నా బరువు పెరగరు. పైగా ఇది తీపి రుచి కలిగినప్పటికీ ఆరోగ్యానికి హాని చేయదు. ఎక్కువ నీటిశాతం ఉండటం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీని వల్ల ఆకలిని తగ్గించుకోవచ్చు. చర్మం మెరవాలంటే సరైన పోషణ అవసరం. పైనాపిల్ తినడం వల్ల చర్మం ప్రకాశిస్తుంది. ముడతలు తగ్గుతాయి. ఈ పండు పొడిబారిన చర్మానికి తేమను అందిస్తుంది. పింపుల్స్ వంటి సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యకరమైన చర్మం కోసం దీనిని ఆహారంలో చేర్చడం మంచిది. పైనాపిల్ గుండె, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, ఎముకలు, బరువు నియంత్రణ, చర్మం వంటి అనేక భాగాలకు మేలు చేస్తుంది.

# మార్కెట్‌కు ఈవీ కిక్.. త్వరలో విడుదలకానున్న బెస్ట్ టూ వీలర్స్ ఇవే



దేశ మార్కెట్ లో ఎలక్ట్రిక్ స్కూటర్ల హవా కొనసాగుతోంది. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా అన్ని చోట్లా ఇవి పరుగులు తీస్తున్నాయి. కొత్త గా ద్విచక్ర వాహనం కొనుగోలు చేయాలనుకునే వారితో పాటు పాత వాహనాన్ని మార్చాలనుకునే వారు కూడా ఎలక్ట్రిక్ స్కూటర్లపై ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ లో అనేక బ్రాండ్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులో ఉన్నాయి. భారతదేశంలో అందుబాటులో ఉన్న ఉన్న ఈవీ స్కూటర్లు స్టైల్, కంఫర్ట్, మన్నిక, రేంజ్ విషయంలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. మీరు కూడా ఎలక్ట్రిక్ వాహనం తీసుకోవాలనుకుంటే ఇదే మంచి అవకాశం. అలాగే మరికొన్ని స్కూటర్లు కూడా ఈ ఏడాది చివరిలో, వచ్చే ఏడాది విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా మార్కెట్ లోకి రానున్న స్కూటర్ల వివరాలు, ధరను తెలుసుకుందాం.గోగోరో 2 సిరీస్గోగోరో 2 సిరీస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ను 2026 మార్చిలో విడుదల చేయనున్నారు. దీని ధర సుమారు రూ.1.50 లక్షల వరకూ ఉండవచ్చని భావిస్తున్నారు. సుమారు 170 కిలోమీటర్ రేంజ్ వస్తుంది. దీనిలోని లిథియం %–% అయాన్ బ్యాటరీని ఇంట్లో చార్జింగ్ చేసుకోనవసరం లేదు. స్వాపింగ్ స్టేషన్ కు వెళ్లి క్షణాల్లో మార్చు కోవచ్చు. సుమారు 122 కిలోల బరువుంటే ఈ స్కూటర్.. టెక్నాలజీని ఇష్టపడే వారికి బాగా నప్పుతుంది. ముఖ్యంగా నగరంలో ప్రయాణానికి అనువుగా ఉంటుంది.సుజుకీ బర్గ్ మాన్ ఎలక్ట్రిక్సుజుకీ నుంచి బర్గ్ మాన్ పేరుతో పెట్రోల్ వెర్షన్ వెహికల్ గతంలోనే విడుదలైంది. ఆ వెర్షన్ ను ఇప్పుడు ఎలక్ట్రిక్ విభాగంలో తీసుకువస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో ఈ స్కూటర్ విడుదలవుతుందని అంచనా. దీనిలో 4 కేడబ్ల్యూ బ్యాటరీ ఏర్పాటు చేశారు. సింగిల్ చార్జిపై సుమారు 90 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.1.20 లక్షల వరకూ ఉండవచ్చు.ఇవి కూడా చదవండిఆధునిక ఫీచర్లు, లేటెస్ట్ టెక్నాలజీతో రూపొందిస్తున్న వెస్పా ఎలక్ట్రిక్ స్కూటర్ 2026 మార్చిలో మార్కెట్ లోకి విడుదల కానుంది. స్టైల్ తో పాటు సౌకర్యం కోరుకునే వారికి చాలా బాగుంటుంది. కేవలం 3.5 గంటల్లో బ్యాటరీని పూర్తిస్థాయిలో చార్జింగ్ చేసుకోవచ్చు. సుమారు వంద కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గంటకు గరిష్టంగా 70 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేయవచ్చు. దీని ధర రూ.1.70 లక్షల వరకూ ఉంటుందని అంచనా.విడా వీఎక్స్2అత్యంత తక్కువ ధరకే లభిస్తున్న ఎలక్ట్రిక్ స్కూటర్లలో విడా వీఎక్స్2 ఒకటి. కేవలం రూ.70 వేల కంటే తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకువచ్చారు. దీనిలో వీఎక్స్2 గో, వీఎక్స్2 ప్లస్, వీఎక్స్2 ప్రో అనే వేరియంట్లు ఉన్నాయి. వేరియంట్ల వారీగా బ్యాటరీ సామర్థ్యం మారుతూ ఉంటుంది. కాంపాక్ట్ డిజిటల్, భౌతిక కీ ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్ ప్రస్తుతం మార్కెట్ లో అందుబాటులో ఉంది.గోగోరో క్రాస్ ఓవర్గోగోరో క్రాస్ ఓవర్ స్కూటర్ ఈ ఏడాది డిసెంబర్ లో విడుల అవుతుందని మార్కెట్ నిపుణుల అంచనా. దీని ధర రూ.1.20 లక్షల వరకూ ఉండొచ్చని భావిస్తున్నారు. పూర్తిస్థాయి సింగిల్ చార్జిపై సుమారు 111 కిలోమీటర్ల వరకూ ప్రయాణం చేయవచ్చు. గంటకు గరిష్టంగా 60 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. విద్యార్థులు, ఉద్యోగస్తులకు చక్కగా సరిపోతుంది. అన్ని రకాల రోడ్లపై ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణం చేయవచ్చు.

# పెరగనున్న క్యాబ్ చార్జీలు.. వినియోగదారులపై అదనపు భారం



ఈ మార్గదర్శకాలను మూడు నెలల్లోపు అమలు చేయాలని మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు సూచించింది. కష్టమర్లపై అదనపు భారం పడకుండా, పోటీని తగ్గించకుండా సహేతుకమైన ఛార్జీలను నిర్ధారించడం దీని ఉద్దేశ్యం. ఇది కాకుండా డ్రైవర్ బుకింగ్‌ను అంగీకరించి ఎటువంటి..కాదేది సామాన్యుడి పై ఆర్థిక భారాలకు అనర్హం అన్నట్లు ఉన్నాయి పరిస్థితులు..ఒకప్పుడు విమానాలు..ఆ తరువాత రైళ్లు..ఇప్పుడు క్యాబ్ సర్వీసులు ఎంటా అనుకుంటున్నారా అదే డైనమిక్ ప్రైసింగ్.. యస్ ఇప్పుడు క్యాబ్ సర్వీసులకు డైనమిక్ ప్రైసింగ్ అమలులోకి వచ్చింది.. ఓలా,ఉబర్, రాపిడో సర్వీసులు పీక్ అవర్స్ లో రెట్టింపు ఛార్జీలు వేసేందుకు కేంద్ర రవాణా శాఖ అనుమతినిచ్చింది. దీంతో క్యాబ్ వినియోగదారులకు రవాణా ఛార్జీలు మరింత పెరగనున్నాయి%ొ%ఇప్పటి వరకు విమానాలు,రైళ్ల కే పరిమితమైన డైనమిక్ ప్రైసింగ్ క్యాబ్ సర్వీసులకు అమలులోకి వచ్చింది..కనీస ధరకు అదనంగా రెండు రెట్లు ఛార్జీలు వసూలు చేసుకునేందుకు ఓలా , ఉబర్ , ర్యాపిడో క్యాబ్ సంస్థలకు కేంద్రం అనుమతి ఇచ్చింది%ొ%ఈ నెల నుంచి ఇది అమలులోకి వచ్చింది.ఇది కూడా చదవండి: %ఎఅతీఖశ్రీ ఎఱఎవశీ%: అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి.. రీల్స్ చేద్దామని వెళ్తే.. చివరికి జరిగిందిదే2025 మోటార్ వెహికల్ ఎగ్రిగేటర్ గైడ్‌లైన్స్‌ను మార్చిన భారత ప్రభుత్వం నూతన రవాణా విధానం ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో గరిష్ట సర్జ్ ప్రైసింగ్ మునుపటి 1.5 రెట్ల నుండి 2 రెట్లకు పెంచింది..ఇది పీక్ గంటల్లో ఎక్కువ డిమాండ్ ఉన్నప్పుడు క్యాబ్ సంస్థలు డైనమిక్ ఫేర్ (రెట్టింపు ఛార్జ్) అమలు చేసేందుకు అనుమతి ఇచ్చింది. అధిక డిమాండ్ ఉన్న సమయాల్లో కస్టమర్లకు వెంటనే క్యాబ్ అందించేందుకు ఇది సహాయపడుతుందని చెబుతున్నారు.ఇవి కూడా చదవండివంట పాత్రలు జిడ్డుగా మారుతున్నాయా? చిటికెలో శుభ్రం చేసే డైనమిక్ ప్రైసింగ్ అంటే ఏమిటి?డైనమిక్ ప్రైసింగ్ అంటే డిమాండ్ మరియు సరఫరా పరిస్థితులను బట్టి ధరలను మార్చే పద్ధతి. ఉదాహరణకు, రాత్రి సమయంలో టాక్సీలకు డిమాండ్ ఎక్కువగా ఉంటే, ధరలు పెరుగుతాయి. ఇది డ్రైవర్లు వినియోగదారులకు అదనపు సేవలు అందించడానికి ప్రోత్సాహకంగా పనిచేస్తుంది. ఈ మార్పు మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయం గల వ్యక్తులకు భారం. ఎందుకంటే పీక్ గంటల్లో ధరలు ఎక్కువగా ఉంటాయి. సామాన్యులకు భారం తప్పదు.

# జీతం కన్నా ముందే లోన్

# ఈఎంఐ తేదీ వచ్చేస్తోందా.. ఇలా చేస్తే నో టెన్షన్




రాకేష్ ఒక కంపెనీలో సూపర్ వైజర్ గా పనిచేస్తున్నాడు. బ్యాంకులో హోమ్ లోన్ తీసుకుని నగరంలో ఒక ఫ్లాట్ కొనుగోలు చేసి, భార్యా పిల్లలతో జీవిస్తున్నాడు. ప్రతి నెలా అతడికి వచ్చే జీతం నుంచి హోమ్ లోన్ ఈఎంఐలు కట్ అవుతున్నాయి. మిగిలిన జీతంతో హాయిగా జీవనం సాగుతోంది. అతడికి ప్రతినెలా ఒకటో తేదీ జీతం పడుతుంది. అందుకునే 3వ తేదీని ఈఎంఐకి గడువుగా పెట్టుకున్నాడు.ఇటీవల కంపెనీలో జరిగిన మార్పుల నేపథ్యంలో జీతం ప్రతి నెలా ఐదో తేదీ జమ చేస్తున్నారు. అంటే జీతం కన్నా ముందుగానే ఈఎంఐ తేదీ వచ్చేస్తోంది. దీంతో డబ్బులు సర్దుబాటు చేయడానికి రాకేష్ తీవ్ర ఇబ్బందులు పడేవాడు. అనంతరం సహోద్యోగుల సలహాతో ఈఎంఐ తేదీని 8వ తేదీకి మార్చుకున్నాడు. ఒక్క రాకేష్ కి మాత్రమే కాదు అందరికీ ఇలాంటి అవకాశం ఉంది. అది ఎలా చేయాలనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.బ్యాంకులో రుణం తీసుకుని ప్రతి నెలా వాయిదాలు కట్టడం ప్రారంభించిన తర్వాత, ఈ వాయిదా తేదీని మార్చుకునే అవకాశం రుణగ్రహీతలకు ఉంది. కానీ దానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి.హెచ్ డీఎఫ్ సీ, ఎస్బీఐ, ఐసీఐసీఐ వంటి బ్యాంకులు ఈఎంఐ తేదీని మార్చుకోవడానికి అనుమతి ఇస్తాయి. అంటే ఈఎంఐ తేదీని రీషెడ్యూల్ చేసుకోవచ్చు. అయితే ఈ అవకాశం రుణకాలంలో ఒక్కసారి మాత్రమే ఉంటుంది.కొందరు డిజిటల్ రుణదాతలు మాత్రం ఇలాంటి మార్పులకు అంగీకరించరు. ఎందుకంటే ఒక్కసారి మీ ఈఎంఐ తేదీని ఫిక్స్ చేశాక, ఆ ప్రాసెస్ లాక్ అయిపోతుంది. మీరు ప్రతినెలా ఆ తేదీన వాయిదా కట్టాల్సిందే.అందరు రుణగ్రహీతలకు ఇలా ఈఎంఐని మార్చుకునే అవకాశం ఉండదు. ఇప్పటికే వాయిదాలను గడువు అనంతరం కట్టి ఉంటే వర్తించదు. మీ లావాదేవీల నిర్వహణ సక్రమంగా ఉంటేనే అంగీకరిస్తారు. లేకపోతే మీ అభ్యర్థన తిరస్కరిస్తారు.ఈఎంఐ తేదీ మార్పునకు సంబంధించి బ్యాంకుల వారీగా కొన్ని నిబంధనలు ఉంటాయి. ప్రాసెసింగ్ ఫీజులు, డాక్యుమెంట్ చార్జీలు వసూలు చేస్తారు. కాబట్టి ముందుగానే వాటిని తనిఖీ చేసుకోవాలి.ప్రయోజనాలుజీజీతం పడిత తర్వాత ఈఎంఐ షెడ్యూల్ తేదీ పెట్టుకుంటే రుణగ్రహీతకు మానసిక ప్రశాంతత లభిస్తుంది. తేదీ దాటిపోతుందనే ఒత్తిడి ఉండదు.ఆలస్య రుసుముల బాధ ఉండదు, చెక్కులు బౌన్స్ కావు. జరిమానాలు చెల్లించే అవసరం ఉండదు.క్రెడిట్ స్కోర్ పై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదు. ప్రతి నెలా సమయానికి వాయిదాలు చెల్లిస్తే స్కోర్ ఇంకా మెరుగవుతుంది.మీ బడ్జెట్ ను చక్కగా ప్లాన్ చేసుకోవచ్చు. ఈఎంఐలకు పోను మిగిలిన మొత్తంలో ఇంటిని నడుపుకోవచ్చు.క్రెడిట్ స్కోర్ పెరగడం వల్ల భవిష్యత్తులో తక్కువ వడ్డీకే ఎక్కువ మొత్తంలో రుణం పొందే అవకాశం ఉంటుంది.

# బ్యాంకు ఖాతాదారులకు శుభవార్త చెప్పిన ఆర్‌బీఐ.. కేవైసీ కష్టాలకు చెక్




భారతదేశంలో బ్యాంకింగ్ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో వచ్చిన టెక్నాలజీ మార్పుల వల్ల నగదు లావాదేవీలు సులభం అయ్యాయి. అయితే బ్యాంకుల ఖాతాదారులకు కేవైసీ అప్‌డేట్ అనేది పెద్ద సమస్యగా మారుతుంది. తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేవైసీ కష్టాలకు చెక్ పెట్టేలా కీలక నిర్ణయం తీసుకుంది. కేవైసీ విషయంలో ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా కస్టమర్ వివరాలను అప్‌డేట్ చేసే ప్రాసెస్‌ను మరింత సులభతరం చేసింది. కేవైసీ వివరాలను అప్‌డేట్ చేయాల్సిన ప్రతిసారీ మీ బ్యాంక్ బ్రాంచు సందర్శించాల్సిన అవసరం లేదని పేర్కొంది. కేవైసీ అప్‌డేట్‌కు సహాయం చేయడానికి ఆర్‌బీఐ బిజినెస్ కరస్పాండెంట్లకి అనుమతి ఇచ్చింది. ఈ బీసీల్లో ఎన్‌జీఓలు, స్వయం సహాయక బృందాలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు వంటివి ఉన్నాయి. ఇకపై మీరు సమీపంలోని అధీకృత బీసీను సందర్శించడం ద్వారా మీ కేవైసీ అప్‌డేట్ చేసుకోవచ్చని ఆర్‌బీఐ పేర్కొంది. మీరు కేవలం మీ చిరునామా మాత్రమే మారాలని కోరుకుంటే ఒక సాధారణ స్వీయ ప్రకటన ద్వారా అడ్రస్ అప్‌డేట్ చేసుకోవచ్చని పేర్కొంది. కేవైసీ సమస్యల కారణంగా చాలా మంది ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు లేదా స్కాలర్‌షిప్స్ నుంచి డబ్బు పొందడంలో జాప్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ కొత్త వ్యవస్థ ప్రతి ఒక్కరూ తమ వివరాలను అప్‌డెటెడ్‌గా ఉండేలా చూసుకోవడంతో పాటు మరిన్ని సౌకర్యాలను పొందేలా చేస్తుందని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. బ్యాంకు ఖాతాదారులు దగ్గరల్లోని బీసీలను సందర్శించి కేవైసీ అప్‌డేట్ చేసుకోవచ్చు. మీ అప్‌డేటెడ్ వివరాలను అందించి బయోమెట్రిక్ ఆధారిత ఈ-కేవైసీ ఉపయోగించి మీ గుర్తింపును ప్రామాణీకరించుకోవచ్చు. సంబంధిత రసీదు తీసుకొని మీ బ్యాంక్ నుండి నిర్ధారణ కోసం వేచి ఉండాలి. అయితే కేవైసీ అప్డేట్ గడువు ముగిసేలోపు మూడు రిమైండర్లను పంపాలని బ్యాంకులను ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఈ రిమైండర్లలో కనీసం ఒకటి భౌతికగా ఉండాలని పేర్కొంది. గడువు తేదీ తర్వాత కూడా బ్యాంకులు ఖాతాదారులకు లేఖలు లేదా సందేశాలతో గుర్తు చేస్తూనే ఉండాలి. గ్రామీణ మరియు సెమీ అర్బన్ ప్రాంతాలలో ప్రత్యేక కేవైసీ అప్‌డేట్ శిబిరాలను నిర్వహించాలని బ్యాంకులకు ఆర్‌బీఐ సూచించింది. పెండింగ్‌లో ఉన్న వివరాలను అప్‌డేట్ చేయడంతో పాటు ఇన్ యాక్టివ్ అకౌంట్స్‌ను తిరిగి యాక్టివేట్ చేయాలని కోరింది. బ్యాంకింగ్ సేవలను క్రమబద్ధీకరించడంలో ఈ-కేవైసీ కీలక పాత్ర పోషిస్తోందని, కాబట్టి ఖాతాదారులు కూడా తమ కేవైసీను అప్‌డేట్ చేసుకోవాలని స్పష్టం చేసింది.

## కొత్తగా ఉద్యోగంలో చేరేవారికి

## మోదీ సర్కార్ అదిరిపోయే శుభవార్త.. కొత్త స్కీమ్!




ఈ పథకం మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక చొరవ. ఇది ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పనను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం ప్రధానంగా కంపెనీలు, ఎక్కువ మంది ఉద్యోగులను నియమించుకునేలా ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రతిగా వారికి ప్రభుత్వ సబ్సిడీ లేదా ఆర్థిక ప్రయోజనాలు..కేంద్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాల కోసం ఒక కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఇది అందరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. ఇది ఉపాధికి సంబంధించిన ప్రభుత్వం ప్రోత్సాహక పథకం. ఈ పథకం పేరు ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ (%జుూ×%). దేశంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోంది. యువత చదువుతున్నారు. కానీ ఆ తర్వాత వారు ఉద్యోగం కోసం వెతుక్కోవాల్సి ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మోడీ ప్రభుత్వం కెబినెట్‌లో %జుూ×% పథకాన్ని ఆమోదించింది. ఈ పథకం కింద యువతకు ఉద్యోగాలు ఎలా లభిస్తాయో, ప్రయోజనాలు ఏమిటి? ఈ పథకానికి ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చో తెలుసుకుందాం? పథకం మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక చొరవ. ఇది ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పనను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం ప్రధానంగా కంపెనీలు, ఎక్కువ మంది ఉద్యోగులను నియమించుకునేలా ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రతిగా వారికి ప్రభుత్వ సబ్సిడీ లేదా ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. ఈ పథకం కింద రాబోయే 2 సంవత్సరాలలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు సృష్టించబడతాయి. వీటిలో దాదాపు 2 కోట్ల మంది యువతకు మొదటిసారి ఉద్యోగాలు లభిస్తాయి. ఈ పథకం 1 ఆగస్టు 2025 నుండి 31 జూలై 2027 వరకు సృష్టించబడిన ఉద్యోగాలకు వర్తిస్తుంది.ఇది కూడా చదవండి: %ఎఅతీఖశ్రీ ఎఱఎవశీ%: అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి.. రీల్స్ చేద్దామని వెళ్తే.. చివరికి జరిగిందిదేఈ పథకాన్ని కేంద్ర బడ్జెట్ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ పథకం కింద దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. దేశ ఆర్థిక వేగాన్ని వేగవంతం చేయడం, యువతకు ఉపాధి అవకాశాలను అందించడం మరియు 'కార్మిక మార్కెట్'ను అధికారికీకరించడం వైపు ఈ పథకం ఒక ముఖ్యమైన అడుగు.ప్రయోజనం ఏమిటి? పథకం కింద మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారికి ప్రభుత్వం రెండు విడతలుగా రూ.15,000 వరకు ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఉద్యోగంలో చేరిన 6 నెలల తర్వాత మొదటి విడత, 12 నెలల తర్వాత రెండవ విడత అందిస్తుంది. ఈ ప్రోత్సాహక మొత్తాన్ని రూ.లక్ష వరకు జీతం ఉన్న ఉద్యోగులకు కూడా అందిస్తారు.ఇది కూడా చదవండి:: రైతులకు గుడ్‌న్యూస్.. పీఎం కిసాన్ 20వ విడత వచ్చేది అప్పుడే..!దీనితో పాటు మరిన్ని ఉద్యోగాలను సృష్టించడానికి కంపెనీలకు 2 సంవత్సరాల పాటు ప్రత్యేక ప్రోత్సాహకాలు కూడా అందుతాయి. వారికి ప్రతి నెలా రూ. 3,000 లభిస్తాయి. మొత్తంమీద ఈ పథకం ముఖ్యంగా ఇటీవల ఉపాధి పొందిన లేదా మహమ్మారి తర్వాత నిరుద్యోగులుగా మారిన యువతకు ప్రయోజనకరంగా ఉంటుంది.ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు?ఈ ప్రభుత్వ పథకాన్ని ఎవరైనా సద్వినియోగం చేసుకోవచ్చు. ఎందుకంటే ప్రస్తుతం దీనికి ఎటువంటి అర్హత నిర్ణయించలేదు. అంటే, నిరుద్యోగులందరూ ఉపాధి పొందిన తర్వాత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

## 80 గంటల బ్యాటరీతో

## రికార్డు!.. ఈ హెడ్ ఫోన్స్ ధర ఎంతో తెలుసా?



నథింగ్ సంస్థ భారత మార్కెట్లో తన ఉనికిని మరింత చాటుకుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నథింగ్ ఫోన్ 3 తో పాటు, సంస్థ తొలిసారిగా తమ బ్రాండ్ పై రూపొందించిన హెడ్‌ఫోన్లను కూడా విడుదల చేసింది. నథింగ్ హెడ్‌ఫోన్ (1) పేరుతో విడుదలైన ఈ హెడ్‌ఫోన్లు, ఒకే ఛార్జ్‌పై ఏకంగా 80 గంటల ప్లేబ్యాక్ సమయాన్ని అందించగల సామర్థ్యంతో వినియోగదారులను ఆశ్చర్యపరుస్తున్నాయి.నథింగ్ సంస్థ తన సరికొత్త ఉత్పత్తులతో భారత మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఎంతోమంది వినియోగదారులు ఎదురుచూస్తున్న నథింగ్ ఫోన్ 3 తో పాటు, సంస్థ తొలి హెడ్‌ఫోన్ నథింగ్ హెడ్‌ఫోన్ (1) ను కూడా ఆవిష్కరించింది. ఈ హెడ్‌ఫోన్ ఏకంగా 80 గంటల ప్లేబ్యాక్ సమయం అందిస్తూ వినియోగదారులను ఆకట్టుకుంటోంది. అత్యాధునిక ఫీచర్లు, వినూత్న డిజైన్‌తో మార్కెట్లో సంచలనం సృష్టించడానికి సిద్ధంగా ఉన్న ఈ ఉత్పత్తుల పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.నథింగ్ హెడ్‌ఫోన్ (1) ప్రత్యేకతలునథింగ్ హెడ్‌ఫోన్ (1) లో 40 మి.మీ డైనమిక్ డ్రైవర్లు ఉన్నాయి. వీటిని %ఖజుఖీ% ప్రత్యేకంగా ట్యూన్ చేసింది. ఇందులో 1040%పొూష్ట% లిథియం–అయాన్ బ్యాటరీని అమర్చారు. యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ లేకుండా 80 గంటలు, %ూచీజ% ఆన్ చేసి 35 గంటల ప్లేబ్యాక్ సమయం లభిస్తుంది.రియల్–టైమ్ అడాప్టివ్ %ూచీజ%, ట్రాన్స్‌పరెన్సీ మోడ్ ఈ హెడ్‌ఫోన్ ప్రత్యేకతలు. ఛార్జింగ్ స్థితిని తెలిపే %ూజుణ% ఇండికేటర్లు, ఆన్–హెడ్ డిటెక్షన్, లో–లాగ్ మోడ్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. కనెక్టివిటీకి బ్లూటూత్ 5.3 తో పాటు 10 మీటర్ల పరిధిని కలిగి ఉంది. డ్యూయల్ కనెక్షన్లు, గూగుల్ ఫాస్ట్ పెయిర్, మైక్రోసాఫ్ట్ స్విఫ్ట్ పెయిర్ కు మద్దతు ఇస్తుంది. %×ూ%52 రేటింగ్ తో ధూళి, నీటి నిరోధకత కలిగి, నిత్యం వాడకానికి అనుకూలంగా ఉంటుంది.ధర, లభ్యతనథింగ్ హెడ్‌ఫోన్ (1) రెండు రంగుల్లో లభిస్తుంది: నలుపు, తెలుపు. దీని ధర రూ. 21,999. అయితే, జూలై 15, 2025 నాడు రూ. 19,999 కి లభిస్తుంది. %ూదీజ% బ్యాంక్ క్రెడిట్ కార్డులు వాడిన వారికి రూ. 1250 తగ్గింపు లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, మింత్ర, క్రోమా, విజయ్ సేల్స్, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్, ఇతర రిటైల్ స్టోర్లలో జూలై 15, 2025 నుండి కొనుగోలు చేయవచ్చు.నథింగ్ ఫోన్ 3: విశేషాలుఈవెంట్‌లో నథింగ్ ఫోన్ 3 ని కూడా విడుదల చేశారు. ఇది గతంలో వచ్చిన ఫోన్ 2 కు వారసుడు. మునుపటి గ్లిఫ్ ఇంటర్‌ఫేస్ స్థానంలో గ్లిఫ్ మ్యాట్రిక్స్ తో వచ్చింది. క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ 8%ం% జెన్ 4 చిప్‌సెట్ తో అత్యుత్తమ పనితీరును అందిస్తుంది.నథింగ్ ఫోన్ 3 కి ఐదేళ్ల ఆండ్రాయిడ్ ఓఎస్ అప్‌డేట్లు, ఏడేళ్ల సెక్యూరిటీ ప్యాచ్‌లను అందిస్తామని సంస్థ హామీ ఇచ్చింది. దీని ధర రూ. 79,999 (12%+దీం256+దీ% వేరియంట్) నుండి ప్రారంభమవుతుంది. 16%+దీం512+దీ% మోడల్ ధర రూ. 89,999. ఫోన్ 3 ని ప్రీ-బుక్ చేసుకున్న తొలి కస్టమర్లకు నథింగ్ ఇయర్ (రూ. 14,999 విలువైనది) ఉచితంగా లభిస్తుంది. అదనంగా ఒక సంవత్సరం విస్తరించిన వారంటీ కూడా ఇస్తారు.